REGISTERED No. 1118

అనుబంధము

విడిపత్రిక అణా

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder K NAGESWARA RAO

Editor S SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 14-7-40 ఆదివారము MADRAS, SUNDAY JULY 14, 1940 { No. 99

గాంధిమహాత్మునకు బ్రిటిషు ప్రభుత్వ ప్రత్యుత్తరము

బ్రిటిష విమానదళ అద్భుత చర్యలు

చైనా-బర్మామార్గమునుగురించి ఆంగ్ల-జపానుసంభాషణలు

సమాధానము కుదుర్చుకొనుటకు కృతనిశ్చయము

జపాను షరతులు బ్రిటను అంగీకరించెనని జపాను పత్రిక ప్రకటన

ఇండో-చైనా గవర్నరు జపాను సైన్యములకు తోడ్పడ నంగీకరించెను

సంభాషణ లింకను సాగుచున్నవి

లండను, జూలై 13 —

బర్మా సరిహద్దులమీదుగా చైనాకు ఆయుధ సామగ్రిని పంపకుండ నిషేధింపవలెనను విషయమునుగురించి ఆంగ్లప్రభుత్వమునకును జపాను ప్రభుత్వమునకును జరుగుచున్న సంభాషణలు ఇంకను జరుగుచునే యున్నవనియు, దానినిగురించి యెట్టినిశ్చయములకును రాలేదనియు బ్రిటిషు అధికారు లిచట తెలుపుచున్నారు

టోకియోయందలి బ్రిటిషు రాయబారి నేటి దినమున జపాను ప్రభుత్వ విదేశాంగమంత్రిని దర్శించి మాటలాడెను మరల దర్శించి సంభాషింపనున్నాడు ఉభయులకును న్యాయమగు సమాధానమును కుదుర్చుకొనుటకు సకలప్రయత్నములను గావింపబడును -అని బ్రిటిషు అధికారు లద్వారా దెలియుచున్నది.

జపాను షరతులు

టోకియో, జూలై 13 —

బర్మారహదారిని గురించి బ్రిటిషు-జపాను ప్రభుత్వములకు ఒడంబడిక కుదిరెననియు, అందీక్రిందిమరతులు గలవనియు "అసాహిషింబన్" పత్రిక ప్రకటించుచున్నది —

(1) బర్మామీదుగా చంకింగునకు- ఆయుధములు, మందుగుండుసామగ్రి, మోటారు లారీలు, పెట్రోలు మొదలుగాగల సరకుల రవాణాను బ్రిటిషుప్రభుత్వమువారు నిషేధించెదరు

(2) అవసరమగునో- రంగూనునందు నివసించుచున్న జపానీయులు, ఏయే సరకులు రవాణా చేయబడుచున్నవను విషయమును కనిపెట్టి పరీక్షించుచుండవచ్చును. ఇందుకుగాను, రంగూనునందలి జపాను కౌన్సలు సిబ్బంది హెచ్చింపబడును

పైమరతులలో రెండవదానిని, ఒడంబడికలో వ్రాసికొనకపోవచ్చునేనియు, కాని జపాను ప్రభుత్వము తనంతటతానుగ నట్టిచర్య గైకొనునేనియు, బ్రిటిషు అధికారులు అడ్డుపెట్టకుండ ఆచరణలో అంగీకరించెదరనియు "అసాహిషింబన్" పత్రిక ప్రకటించుచున్నది

జపానుసైన్యములకు ఇండో-చైనా గవర్నరువాగ్దానము

టోకియో, జూలయి 13 —

దక్షిణ చైనాయందలి జపాను సైన్యముల ప్రతినిధియగు కర్నలు కెన్లిహో సాటోగారు, నిన్నటిదినమున- పరాను ఇండో-చైనా గవర్నరగు జనరలు కౌట్రూగారితో హనోయిలోద్ద ఒకగంటసేపు సంభాషించెనని- డోమెయిఏజన్సీ వార్త దెలుపుచున్నది

సంభాషణ ముగిసి తిరిగి వెళ్లునపుడు సాటోగారి బలువురపుల సాటోగారి నడివిరటుల దెలియుచున్నది చైనా సంఘటనమును జయప్రదముగ ముగించుటకు పరాను ఇండో-చైనా అధికారులు సంపూర్ణముగ తోడ్పడవలెనని నేను కోరితిని జనరలు కౌట్రూగారు,-తనకు అధికార మున్నంతవరకు, జపాను సైన్యములతో పూర్తిగ సహకారమొనర్చి తోడ్పడెదననియు, తన అధికారమునకు మించిన విషయములగురించి- జపానుకు సంతృప్తికరమగు విధమున, కేంద్రపరాసుప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేసెదననియు వాగ్దానమొనర్చెను -అని సాటోగారు నడివిరి (రూటరు)

హాంకాంగునందు శాంతిరక్షణ ఏర్పాటులు

హాంకాంగు, జూలై 13 —

హాంకాంగునందు శాంతిభద్రతలను కాపాడుటకుగాను, అధికారులకు ప్రత్యేకాధికారముల నొసగుచు నేడిచట క్రొత్తగ నొక ఉత్తరువు ప్రకటింపబడెను ఈ యుత్తరువు ప్రకారము, ఎక్కడనైనను, ఎప్పుడైనను ప్రజాశాంతికి భంగము కల్గుచున్నపుడు, శాంతిని కాపాడుటకుగాను- ప్రకటన నిలిచియున్న ప్రజలను సహాయమొనర్పవలెనని కోరుటకు, గవర్నరునకుగాని, కలోనియలు నిత్రిటరీకిగాని, మేజస్ట్రేటునకుగాని అధికారముండును

ప్రజాశాంతిని పెంగపరచునని తోచిన ప్రజాసమూహములను బలవంతముగా చెదరగొట్టుటకును, వారంటులేకుండ వైరేటువ్యక్తుల ఇండ్లలో ప్రవేశించుటకును గూడ, ఈ యుత్తరువు నందధికార మొసగబడెను (రూటరు)

ఇండో-చైనాగవర్నరు కేంద్రప్రభుత్వమును ధిక్కరించుట

సెయిగాన్, జూలై 13 —

ఇండో-చైనాగవర్నరు జనరలు కౌట్రూగారి నాపదవినుండి తొలగికచి వైస్ అడ్మిరలు డికూగారిని గవర్నరు-జనరలు పదవికి ఫ్రాంసునందలి పెటెయిన్ ప్రభుత్వమువారు ఉత్తరువుల గావించియుండిరి అయినను, కౌట్రూగారు ఆయుత్తరువును లక్ష్యపెట్టక గవర్నరు-జనరలు పదవియందే వుండి యథాపూర్వకముగ పరిపాలనను సాగించుచున్నాడు. (రూటరు)

బ్రిటనులో శత్రువిమానసష్టములు

జర్మనులుతగ్గించుకొనిచెప్పుట

శనివారంనాడు 12 జర్మనువిమానములు కూల్చబడుట

(రూటరు)

లండను, జూలై 13 —

విమానసష్టములు, చర్యలు గురించి జర్మనులు చెప్పుకొనే సంగతుల గురించి లండనులో ఈ క్రింది విధంగా అధికారయుతమైన వ్యాఖ్య చేయబడినది —

"జర్మను విమాన నష్టములను ఒకలేరీతిగ తగ్గించి జర్మను హైకమాండు ప్రకటనలు తెలుపుచున్నవి ఉదాహరణకు, నిన్న బ్రిటిషు కోస్తాలచుట్టూ కూల్చబడిన శత్రువిమానముల సంఖ్యను ఇవాళటి ప్రకటన సగముచేసి చెప్పుచున్నది నిన్నజర్మనులకు 11 బాంబరు విమానములు నష్టమైనవి రెండుబ్రిటిషుపోరాట విమానములు నష్టమైనవి ఇంకా, జూలై 11న బ్రిటిషు నష్టములగురించి ఏదోక్రొత్తకోతకోస్తూ, ఆనాడు జర్మనునష్టములగురించి ఇవాళటిప్రకటన తెలుపలేదు ఆనాడు బ్రిటిషు పోరాట విమానములు యుద్ధ చర్యలో నాలుగు నష్టమైనవి దానికి బదులుగా 23 జర్మను విమానములు నష్టమైనవి "

శత్రుబాంబరు కూల్చబడుట

ఇవాళ ఉదయం ఇంగ్లీషుఘాలెలుమీదగ ఒక శత్రుబాంబరును బ్రిటిషు పోరాట విమానములు కూల్చినవని విమానమంత్రివర్గపు ప్రకటన తెలుపుచున్నది

ఇవాళ మొత్తం 12 శత్రువిమానములు నష్టమగుట

లండను, జూలై 13 —

విమానమంత్రివర్గపు ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది —

"ఇవాళముధ్యాహ్నంఇంగ్లీషుచానెల్ జలసంధిమీదుగా బ్రిటిషు పోరాటవిమానములు కొన్నిశత్రువిమానములను ఎదుర్కొని, మూడుబాంబర్లను, మూడు పోరాటవిమానములను కూల్చినవి

"ఇవాళ ఉదయంమునపోరాటవిమాన మొకటి ఒకశత్రుబాంబరును ఎదుర్కొని, దానినికూల్చినదని ఇప్పుడు చెప్పవచ్చును

"వీటితో చేర్చి ఇవాళ నాశనము చేయబడిన శత్రువిమానముల సంఖ్య 12 (ఆరు బాంబర్లు, ఆరు పోరాట విమానములు) అగుచున్నది మన పోరాట విమానము ఒక్కటే ఇవాళ పగలు నష్టమైనది "

ఏడెను శత్రుబాంబులు

ఏడెను, జూలై 13 —

ఇవాళ శత్రుబాంబులు ఏడెనుపై బాంబులు వేసినవి విస్తారమైన నష్టము కలుగలేదు ఇద్దరు దేశీయులు హతులైనారు ముగ్గురు దేశీయులకును, ఒక బ్రిటిషు కార్పొరలుకును కొద్దిపాటి గాయములైనవి

ఎండెను, కీలు, బ్రసెల్సుపై దాడి

బ్రిటిషు బాంబర్ల సాహసచర్యలు

నూనె ఉగ్రాణములు, పడవలు, నౌకాస్థానములను తగులబెట్టుట

(రూటరు)

లండను, జూలై 13 —

విమానమంత్రివర్గపు ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది —

వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగాఉన్నా, శుక్రవారంనాటిరాత్రి బ్రిటిషుబాంబర్లు జర్మనీలోని లక్ష్యస్థానములపై దాడి సాగించినవి ఎండెను, కీలులోని నౌకాస్థానములపై మరల బస్సు తీసినవి వాటికి నష్టము కలిగించినవి మంటలు లేచినవి ఇవాళ పగలు బ్రస్సెల్సు విమానాశ్రయము పైనను, రైనులాండులోని ఆనహీంవద్ద కొన్నిస్థలముల పైనను, పడవల సమూహము పైనను, బ్రూజెసు-ఆస్టెండు కాలువపైనను దాడి తీసినవి మన విమానములన్నీ క్షేమంగా తిరిగి వచ్చినవి ఇవాళ ఉదయం ఘానెలుమీదుగ నాశనమొనర్పబడిన శత్రుబాంబరుగాక, ఇవాళ నాయంత్రం దక్షిణకోస్తా ప్రాంతమున ఒకబాంబరు, మూడు పోరాటవిమానములు కూల్చబడినవి మన పోరాటవిమాన మొకటి కనబడుట లేదు.

వివరములు

నిన్నరాత్రి ఎండెనుమీద బ్రిటిషు బాంబర్లు జరిపిన దాడిలో పెట్రోలియం ఉగ్రాణములు, ఫాక్టరీధనములు, డాకులపై బాంబులు తీవ్రంగా వేయబడినవి. గుర్తుపెట్టుకొన్న భాగంలో సుమారు 20 టన్నుల బరువుగల బాంబులు వివరముగా వేయబడినవి అనేకమంటలు రేగుట, పేలుళ్లు జరుగుట గమనించబడినది చూపు బాగుండినది. లక్ష్యములను గుర్తుపట్టుటలో కష్టమేమీ లేకుండెను. అసలు గుర్తుదగ్గర, విమాన ధ్వంసక ఫిరంగులు అమితముగా అగ్ని కురిపించినవి అయినా ప్రతి బ్రిటిషు విమానమును తానుదెబ్బతీయవలసిన స్థానమునుగుర్తించి, దానిపై జయప్రదంగా బాంబులువేసినది

"ఇతర విమానములు కీలులోని డాకుర్లపై దెబ్బతీసినవి కాలువప్రక్కన బాంబులు వ్రేలినవి పెద్దపేలుడుబాంబులవరుస ఒకటి పడిన తర్వాత గొప్పమెరుపు కనబడి పెద్దపేలుడు జరిగినది "

"ఇవాళ ఉదయం, ఉషఃకాలమతర్వాత, బ్రిటిషు విమానములు తిరిగి దండయాత్ర సాగించినవి. మొట్టమొదటి లక్ష్యము బ్రస్సెల్సు పరిసరములలోనున్న ఎవశే విమానాశ్రయము తర్వాత రైనులాండులోని మిలిటరీలక్ష్యములపై దాడి జరుపబడినది తిక్కిన బాంబర్లు బ్రూజెసు, ఆస్టెండులకు మధ్యను సుమికూడియుండిన సరకు పడవలపై దెబ్బతీయబడినది అనేకపడవలు చెడిపోయినవి. కాలువగట్టులమీద అనేకబరువురకం బాంబులు తగిలినవి "

బ్రిటిషు మోయాలీపై దాడి సాగుచుండుట

శత్రువుకు ఎక్కువ నష్టము

(రూటరు)

కెయిరో, జూలై 13 —

మోయాలీపై దాడి ఇంకా సాగుచున్నదని యుద్ధవార్తా ప్రకటన ఒకటి తెలుపుచున్నది శత్రుబలము తమ కంటె చాలా ఎక్కువగా నున్నా కొద్దిపాటి బ్రిటిషు సైనికదళము ఇంకా నిబడి, శత్రువుకు చాలా నష్టములు కలిగించుచున్నది

"పడమటి ఎడారి రంగమున, కాపుజోకోటను సమీపించిన రెండు శత్రు దళములను నిన్న గట్టిగా మన సైన్యములు ప్రతిఘటించినవి ఇతర రంగములలో చెప్పదగిన నేమీ లేదు "

జెక్కుసైన్యాలు

ఇంగ్లండు చేరినవి

లండను, జూలయి 13 —

ఫ్రాంసునుండి బయలుదేరిన జెక్కుల తుది పటాలము నేడు ఇంగ్లాండుకు సురక్షితముగ వచ్చిచేరినది దీనితో జెక్కుసైన్యాలన్నీ ఏవిధ మగునష్టము లేకుండ ఇంగ్లాండునకు వచ్చినవి జనరలు ఐనరుగారు ఈ సైన్యములకు ప్రధానాధికారిగా వున్నాడు (రూటరు)

ధైర్యంగాఉండండి, ఇప్పుడే పోరాటము ప్రారంభమగుచున్నది

శత్రువునెదుర్కొనడానికి బ్రిటనుసంసిద్ధత

కెనడా, అమెరికా ప్రజలకు అలెగ్జాండరుగారి రేడియోప్రసంగము

(రూటరు)

లండను, జూలై 14 —

బ్రిటిషు ప్రభుత్వమున అడ్మిరాల్టీ మొదటి ప్రభువైన ఏ వి అలెగ్జాండరుగారు కెనడా, అమెరికా ప్రజలకు రేడియోలో ఉపన్యసిస్తూ, మనసముద్రతీరములందు, ఇతరత్ర సంసిద్ధమొనర్పబడిన రక్షణయేర్పాట్లు బ్రిటనుపై దండయాత్రాయత్నమునుగురించినస్థితిని తలక్రిందుచేసినదని చెప్పినారు

బ్రిటనుసంసిద్ధత

వారు ఇట్లుపలికిరి —

"మనదేశంమీద దండెత్తుటమనే జూదగాని యెత్తున ఎదుర్కొనడానికి సంసిద్ధం కాకుండా మేము ఊరకుండలేదు ఈదేశంలో శత్రువు దిగుటకు నీలులేకుండచేయుటకు చేసిన సన్నాహాల వివరములను నేను వివరంగా చెప్పలేను దానికి కారణములు స్పష్టమే కాని, మనసముద్రతీరములందు, ఇతరత్ర, రక్షణసన్నాహములు గట్టిగా సాగినవి, పరిస్థితిని తలక్రిందులొనర్చినవని మాత్రం నేను చెప్పగలను ఈసన్నాహాలన్నిటిలోను అడ్మిరాల్టీవారు విమానమంత్రివర్గముతో అతిసన్నిహితముగా, సరసంగాకలిసి, శత్రుదండయాత్రల గురించి మాకు ముందే హెచ్చరిక వచ్చేటట్లును, వారిని నాశనముచేసి, సముద్రంలో ముంచేటట్లు తగిన ఏర్పాట్లు చేసినారు

ముట్టడి సాధ్యమా? ఇక ముట్టడివిషయం తీవ్రమైనదాడి తాత్కాలికముగ నుండును పట్టుదలగా నుండజాలదు అది జరిగినప్పుడు కూడ, బ్రిటిషు కౌన్సాయిలో నుండే నావళ్ళు మునిగిపోయేది ఇప్పటికినీ 681 లో ఒకటే

ఇంగ్లాండు ప్రాముఖ్యము

ఇప్పటికిని, మన యుద్ధయత్నమునకు ఈద్వీపము ప్రధానస్థానముగనున్నది శత్రువును వెడకి, నాశనము చేయడానికి ఈద్వీపము ప్రధానముగనున్నది ఫ్రెంచి రాజ్యముల నష్టమునో, బ్రిటనులోని విమానాశ్రయములనుండి మాత్రమే జర్మనీపై నిరంతరము దెబ్బతీయ వీలున్నది ఆ ఖరు స్థితిలో, మేము మా డొమినియనల నుండి పోరాడుద మన్నను, ఈద్వీపమును నిలబెట్టుకొని నట్లయిన, అంత్య విజయమునకు కావలసిన కాలము మరింత స్వల్పముగా నుండగలదు

గత ఎనిమిది దినములలో బ్రిటిషు ధూరక్షణలు, విమానదళము కలిసి 90 శత్రువిమానములను నిశ్చయముగా కూల్చినవి బహుశా మరి 50 టిని కూల్చినవి

ఉత్సాహంగా ఉండండి

యునైటెడు స్టేట్సుకు అలెగ్జాండరుగారిట్లు చెప్పిరి —

"మన సమష్టి ఆదర్శాలకుగాను ఉత్సాహంగా, సంతోషంగా ఉండండి అనే గాక, మీ పాత జోను చెప్పినట్లుగ, లొంగి పోవడమా? ఎందుకు? ఇప్పుడే పోరాటం ప్రారంభిస్తున్నాము-అని నేనంటాను. అయినా, ఇప్పుడు మేము సాగించే పోరాటం, మీ జెఫర్సను, లింకను లాంటి మహనీయులు పురికొల్పిన త్యాగముద్వారా మీకు సంక్రమించిన జాతీయ స్వాతంత్ర్య రక్షణార్థమును మీ స్వాతంత్ర్యప్రకటన అంతర్భూతమైన మాత్ర రక్షణమునకు గాను కూడ జరిపే పోరాటము, కేవలం ఇంగ్లాండు "పచ్చని ఆనంద భూమి", స్వాతంత్ర్య పత్రము, మా స్వతంత్ర నోటింగు హక్కు, ప్రజాస్వేచ్ఛల ప్రతిపత్తులను రక్షించుటకు జరిగే పోరాటము మాత్రము కాగు, అని భావించి, స్థిరంచేయవలసినదని నేను అమెరికా మహాప్రజలను కోరుచున్నాను "

అమెరికాలో కృత్రిమపు రబ్బరు

లండను, జూలై 13 —

రాసాయనిక ద్రవ్యాల సహాయముతో రబ్బరును తయారుచేయు యేర్పాటులు ఒకపక్షము దినములలో పూర్తికానునని యు, ఆ యేర్పాటులు సఫలమైతే సంయుక్తరాష్ట్రములవారు రబ్బరు దిగుమతులకు ఇతరదేశములపై ఆధారపడియుండనక్కరలేదనియు, నేమనుండి ఫెన్సు సలహాసంఘ సభ్యుడగు ఎడ్వర్డు పైటినగారు తెలియజేశారు (రూటరు)

నాజీలు క్రొత్తవిమానవ్యూహమును సంకల్పించుట

ప్రత్యక్షవాయుముట్టడి ఫలితము

నిరాశాకరముగ నుండుట

ఫారోసు ఐసులాండు ఐరుమీద జర్మనీ దూకునా?

లండను, జులయి 13 —

బ్రిటనుపై, ప్రత్యక్షముగా వాయుముట్టడి ప్రయోగించుట సాధ్యమగునా యని జర్మనీ గతవారం పట్టుదలతో చేసిన ప్రయత్నము చాలా భర్తుదారిన్నీ, జర్మను నాయకులకు నిరాశాకరముగ నుండెనని రూటరు విమానవిలేఖరి తెలుపుచున్నాడు

పరిశోధకయత్నము

ఆదివారంనుండి జర్మనీ 74 దాడివిమానములను పోగొట్టుకొన్నది బ్రిటిషు కౌన్సాయిలకు, ముఖ్యంగా ఘానెలులో దెబ్బతీయబడినవి అంత రాయము ఏమంత ఎక్కువగా కలుగలేదు. ఫ్రాన్సుపతనమైనతర్వాత, బ్రిటనుపై సలుపబడిన దాడులు, సముద్రమీదగాని, ఆకాశంమీదుగాగాని, బహుశా ఎక్కువగా రెండింటిమీదుగాగాని దండయాత్ర సాగించుటకు ముందుజరుపు పరిశోధకయత్నములుగా నుండినట్లు కనబడినవి యీరాత్రిపోస్తా స్పెయినువరకు జర్మను ఆదీనంలోనుండినందువల్ల అలాంటిదండయాత్ర తత్క్షణ సాధ్యముగ నెంచబడెను

నాజీలక్రొత్తవిమానతంత్రము

నాజీవిమానతంత్రములో అతర్వాత ఏర్పడిన క్రొత్తరీతిగాకూడా ఇప్పుడు ఆకాశంలో సంఖ్యాబలము ఎక్కువకలిగి, ఆబలముకోల్పోవనున్న, రాజ్యమునకు వచ్చునదిగనే యున్నది ఆసంఖ్యా బలక్షీణమెక్కడ? విమానయుద్ధమున జర్మనీకిగల అనుకూలము ఈప్రయత్నం ఇంకా ఎక్కువచేయబడుననిన్నీ, యూ-బోటుయుద్ధము హెచ్చించుటతోకూడ, దండయాత్రాసన్నాహములకు ముందుసాగించబడుననిన్నీ, దండయాత్ర ఇప్పటికి వాయిదా వేయబడుననిన్నీ, కొందరు ఆకాశయుద్ధనిపుణులు భావిస్తున్నారు.

ఫారోసు, ఐసులాండు ఐరుమీదుగ దూకునా?

ఈతంత్రము జరుపుతున్నా, ఫారోసుమీద గాని, ఐసులాండుమీదగాని, ఐరుమీదగాని, వాటన్నిటిమీద వరుసగాగాని నాజీలుమీకుట అసాధ్యము అసంభవముకాదు కాబట్టి, ఈ భాగములలో ఎక్కడకూడా జర్మనులు చేసే యెత్తులను బహుజాగ్రత్తగా గమనించాలి

బ్రిటిషు పోరాటవిమానముల బలము

ఈ వారంలో ఈగొంతు పిసికేయత్నమునకు ప్రతిగా బ్రిటను చేసేకృషిలో చాలా ఉత్సాహకరంగా ఉండేసంగతి ఏమనగా, ఫ్రాన్సు యుద్ధములోవలె మన పోరాటవిమానములు ఒకటేరీతిగ సంఖ్యాలోపము కలిగియుండుట లేదు. పోరాటములో వాటి ఆధిక్యము నిలబెట్టుకొనుచునే యున్నవి బ్రిటను తీరములలో తిరుగుచుండిన నాజీబాంబరు, పోరాటవిమానజట్లను చెదరగొట్టుటలో పది బ్రిటిషు పోరాటవిమానములు మాత్రమే నష్టమైనవి

క్రొత్త సైనికవర్గము

లండన్, జూలై 13 —

సైనిక సేవకుగాను ఇవాళ రిజిస్టరయిన 1908 తరగతివారు 322597 మంది అని తాత్కాలిక లెక్క ఇందులో 1649 మంది తాము యుద్ధ వ్యతిరేకులమని చెప్పుకొనిరి (రూటరు)

టర్కీ ప్రధాని వైఖరి

బ్రిటనులో సంతృప్తి

లండను, జూలై 13 —

బాల్కనులలో అంతర్కలహములు వ్యాపింపజేయుటకు జర్మనీ యెటుల ప్రయత్నించుచున్నదో టర్కీనాయకులిపుడు పూర్తిగా తెలుసుకొని జాగ్రత్తపడుచున్నారని, టర్కీ ప్రధానమంత్రిగారి ఉపన్యాసం వలన స్పష్టమగుచున్నదనియు, అందుచే, టర్కీప్రధాని ఉపన్యాసము, బ్రిటిషు అధికారులకు చాల సంతృప్తిని చేకూర్చినదనియు రూటరు రాజకీయ విలేఖరి వ్రాయుచున్నారు. (రూటరు)

ఫ్రాంసునుండి పోలిషుసైనికులు ఇంగ్లండుచేరుట

బ్రిటిషునౌకాదళపు అద్భుతసహాయానికి కృతజ్ఞత

లండను, జూలై 13 —

వేలకొలది పోలిషుసైనికులను వారికుటుంబములను ఫ్రాంసునుండి సురక్షితంగా ఇంగ్లాండునకు చేర్చుటయందు బ్రిటిషునౌకాదళ మొనర్చిన అమూల్యమగు సహాయమునకు కృతజ్ఞతను తెలుపుచు పోలిష ప్రధానమంత్రియు, సేనాధిపతియునగు జెనరలు సికోర్సికీగారు బ్రిటిషునౌకాదళకార్యాలయమువారి కొకలేఖ దేశము నంపిరి

"ఫ్రాంసులో పోరాటం దుస్తరమైనకొలది, ఆచటనున్న పోలిషు సైనికులస్థితి చాల ప్రమాదకరముగా వచ్చెను శత్రువులతో పోరాటము సాగింపవలెననుగాడవాంఛతో ఫ్రాంసుకు వచ్చిన పోలిషుసైన్యం విధిలేక శత్రువులకు లొంగిపోవలసిన పరిస్థితులు సంభవించేటట్లు కనుపించినవి ఇట్టి విషమస్థితిలో, బ్రిటిషునౌకాదళం వచ్చి అద్భుతమైన సహాయం చేసింది" అని సికోర్సికీగారు నుడివిరి

ఐరోపాఅంతా "ఫాసిస్టు" కావాలి

ఇటలీపత్రికలు - ఇంగ్లండుపై దాడి సూచన?

రోము, జూలై 13 —

"బ్రిటిషు దేశమునకు రోజులు దగ్గరకు వచ్చినవి కొలదివారములలోనే, బ్రిటనుకు శాస్తి జరుగుతుంది" అని, ఇటలీప్రభుత్వపత్రిక యగు "రాలాజియోని ఇంటర్నాజియోన్" అను పత్రిక వ్రాయుచున్నది

కొన్నిదేశములలో ప్రభుత్వములు నూతన పద్ధతులలో పునర్నిర్మిత మగుచున్నవనియు, అయితే వీనిని జాగ్రత్తగ పరీక్షించి నిజము తెలిసికొనకుండ ఆమోదించలేములేదు సంగ్రామము ముగిసి సంధిజరుగు సమయమున- తమచర్యలకు బాధ్యతను తప్పించుకొనుటకుగాను ఈరాజ్యాంగ పునర్నిర్మాణము లొకవిధముగ యెత్తులైయుండును ఫ్రాంసు ప్రభుత్వము ఫాసిస్టుకావచ్చును, నాసిస్టేతరము గావచ్చును ఎటులైనను జర్మనీ ఇటలీపై యుద్ధమున ప్రకటించి సాగించిన శౌర్యలఘలితమునుండి తప్పించుకొనజాలదు. ఐరోపాయంతను గూడ ఫాసిస్టు రాష్ట్రీ కూటమిగ నొనర్చుట ఇటలీ జర్మనీల సంకల్పము అందు స్పెయినుకు స్థానముగలదు హంగరీ మొదటినుండియు గూడ ఇటలీ జర్మనీల నమ్మిన మిత్రముగ ప్రవర్తించుచున్నది హంగరీయొక్క న్యాయమునుకోర్కె లింకను సద్భావముతో శాంతముగ సంతృప్తిపరుపబడకపోవుట హంగరీయొక్క తప్పువలన గాదు బాల్కను రాష్ట్రములందు న్యాయమగు క్రొత్తపద్ధతులలో పునర్నిర్మితము గావలెనను విషయం నిర్వివాదం అని పైపత్రిక వ్రాసెను (రూటరు)

హంగరీతో జర్మనీకి అనుకూలవిధానం

బుడాపెస్టు, జూలై 13 —

మూనిచ్‌లో ఇటీవల హంగరీమంత్రియు జర్మను ఇటాలియను నాయకులతో సంప్రదించి వచ్చిన తరువాత హంగరీప్రభుత్వ విధాన మిపుడు పూర్తిగా జర్మనీ కనుకూలముగ మారిపోయినకొంటు తెలుపుకొరకు గారిపటుకబడి ప్రతిష్ఠ అధికమై ఆతని నాయకత్వము అపారముగ బలపడెను. జర్మనీకి హంగరీనుండి ఆహారపదార్థము లధికముగ గావలసియున్నవనియు, ఇదివరకే చెడిపోయియున్న పైయు ఇంకను నాశనమైపోవు నర్యలకిది సమయముగానని జర్మనునాయకులు భావించి ప్రస్తుతమునకు రీపికపట్టయుండవలసిన దని హిట్లరు హంగరీ ప్రభుత్వమునకు సలహా యిచ్చెననియు తెలియుచున్నది (రూటరు)

పెన్నలో విద్యార్థులు మునిగిపోవుట

నలుగురిలో యిద్దరు కనిపించలేదు

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, జూలై 13:—

నెల్లూరు వెంకటగిరి రాజాగారి పాఠశాలలోని విద్యార్థులు నలుగురు టీపార్టీ చేసుకొనుటకు పెన్ననదికి పోయినట్లును, అక్కడికి దాటి టీపార్టీ చేసుకొని, తొంతరూరు పికారు పోయి యింటికివచ్చుటకు పెన్ననదిని మరల దాటుచుండగా ఇసుకసుడిగుండములో యిద్దరు మునిగినట్లును తెలియుచున్నది. సుడిగుండములో పడి, అగపడకుండా పోయినవారు శ్రీ బాలకవి రామయ్య బి. యల్. గారి పుత్రుడైన శంకరయ్య, రివిన్యూ యిన్సుపెక్టరుగారైన శ్రీ దుర్భా శివయ్యగారి కుమారుడు కమలాకరుడు గాన్లు. వీరిని రాత్రిఅంతయు దీపములు పెట్టి వెదుకుచున్నారు. ఇంతవరకు కళేబరములు కనబడలేదు. నేడు (13-7-40) సాయంకాలము పై విషయము జరిగినది. మిగిలిన యిద్దరు సురక్షితముగా నున్నారు.

భార్యను బాకుతో పొడిచి చంపుట

నిందితునికి ద్వీపాంతరవాసము

కర్నూలు, జూలై 12:- నందికొట్కూరు తాలూకాకు చెందిన చాకలగోనవరం మద్దులేటి పురుషోత్తమ మద్దిగాడు అనునతడు ఈ సంవత్సరము జనవరి 20 వ తేదీనాడు తనభార్యను ఒక బాకుతో చంపి అత్తగారికి తీవ్రగాయములు తగిలించినందులకై ఐ.పి.సి. 302 సెక్షనుక్రింద చార్జిచేయబడిన కేసులో సబ్జడ్జి పి. రాజగోపాలనాయుడు గారు గతిసురువారంనాడు తీర్పు చెప్పిరి.

ప్రాసిక్యూషనువారి వాదనప్రకారము ముద్దాయి తనభార్యతో కాపురము చేయుచుండినయింటికి యెదురుగానే తన అత్తగారిల్లుకూడ ఉండెను. జనవరి 20వ తేదిన ముద్దాయి పూర్తిగా త్రాగివచ్చి తనఅత్తగారి యింటిలోనున్న భార్యను పిలువగా ఆమె నిరాకరించినందున, ఆమెను బాకుతో రొమ్ముపైనను, పీపుపైనను పొడువగా ఆమె తత్క్షణమే మరణించెను. ఆ సమయమున అడ్డమువచ్చిన అత్తను ఆ బాకుతోనే పీపుపై పొడువగా ఆమెకు తీవ్రగాయములు తగిలెను. అచ్చట నున్నవారందరు అతనిని పట్టుకొని గ్రామ మేజస్ట్రేటుదగ్గరికి తీసుకొనిపోగా, అతనిని పోలీసువశము చేసిరి. భార్యను ఖూనీచేసినందులకుగాను ఐ. పి. సి. 302 సెక్షనుక్రింద పోలీసువారు చార్జిచేసిరి.

ముద్దాయి మొట్టమొదట మేజస్ట్రేటుకు ఇచ్చిన వాంగ్మూలములో భార్యను చంపినట్లు ఒప్పుకొనెను.

క్రిందికోర్టులో యిచ్చిన సాక్ష్యములో ముద్దాయి తనభార్య, తిరుపాలగాడు ఒకటిగా నుండుటచేత ఆకస్మికముగా కలిగిన తీవ్రకోపమువలన భార్యను చంపినట్లును అత్తకు ఆకస్మికముగా కలిగిన గాయములకు తాను బాధ్యుడుకాడనియు, అత్త తనను పట్టుకొనినప్పుడు తప్పించుకొని పారిపోవయత్నించుసమయములో ఆమెకు ఆకస్మికముగా గాయము తగిలియుండవచ్చునని చెప్పెను.

అసెస్సరులలో ఒకరు ముద్దాయి నిర్దోషియనియు, మరి ముగ్గురు ముద్దాయి ఐ. పి. సి. 304, 355 సెక్షన్లక్రింద నిందితుడని అభిప్రాయమును తెలిపిరి.

జడ్జిగారుతీర్పుచెప్పుచు క్రిందికోర్టులోను, సెషన్సుకోర్టులోను తిరుపాలగానితో భార్య మాట్లాడుచున్నట్లు ముద్దాయి తెలిపినది నమ్మతగినది కాదనియు, అత్త భార్య తిట్టుటచేతనే తనకు తీవ్రకోపమువచ్చుటకు కారణములేదు గాన ఐ. పి. సి. 300 సెక్షనుక్రింద అతనినేరము అంగీకరించబడదనియు, అసెసరుల అభిప్రాయప్రకారము దోషయుతమే యగు నరవధగా భావించుటకు వీలులేదనియు, ముద్దాయి బాకుతో పొడిచినందువల్ల భార్యకు తత్క్షణమే ప్రాణముపోవుటవల్ల అది భూనిర్మేయనేరమనియు, అతను త్రాగుడువల్ల ముందు ఆలోచనలేక చేసినాడు గాన అతనికి ఉరిశిక్ష విధించవలసిన అగత్యము లేదు గాన 302 సెక్షనుక్రింద జీవిత ద్వీపాంతరశిక్ష విధించి, ఆ తప్పకు తీవ్రగాయములు కలిగించినందులకు గాను 326 సెక్షనుక్రింద మూడు సంవత్సరముల కఠినశిక్ష అనుభవించవలసిన దనియు మొదటిశిక్ష అయినపిదప రెండవశిక్షఅమలులోనికి వచ్చునని తీర్పు చెప్పిరి. (స్వ. వి.)

కడపతాలూకా కాంగ్రెసుసంఘము

10-7-40 తేది మధ్యాహ్నము 2 గంటలకు నూతన కడపతాలూకా కాంగ్రెసుసంఘ యెన్నికలు, కడపజిల్లా కాంగ్రెసు కార్యాలయములో శ్రీ నంద్యాల వరదారెడ్డిగారి అధ్యక్షతక్రింద జరుపబడెను.

శ్రీ డి. నాగపట్టాభిరెడ్డిగారు అధ్యక్షుడుగను, శ్రీ జంగలరెడ్డి పెద్దిరెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగను, పోటిలేకనే యెన్నుకొనబడిరి. తదితర కార్యనిర్వాహక సభ్యులనుకూడా యెన్నుకొనిరి." అని ఎన్నికోద్యోగి శ్రీ నంద్యాల వరదారెడ్డిగారు తెల్పుచున్నారు.

పూనాసభ చరిత్రాత్మకము

రాష్ట్రకాంగ్రెసు సమావేశము

అగత్యము

శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారి హెచ్చరిక

శ్రీ రెబ్బాప్రగడ మందేశ్వర శర్మగారు 27-7-40 వ తేదీన పూనాలో జరుగనున్న అఖిలభారత కాంగ్రెసుసంఘసభను గురించి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.—

"27-7-40 తేదీన పునాలో జరుగనున్న అఖిలభారత కాంగ్రెసుసంఘసభ సర్వవిధముల చరిత్రాత్మకమైనది. ఒక మూల పాత ప్రపంచమునందు తొలి తొలుమారుచేయు మహాయుద్ధము జరుగుచున్నది. దాని ఝంఝామారుతములో బ్రిటిషు సామ్రాజ్యమనే నౌకవుర్రూతలూగుచున్నది. ఇట్టి స్థితిలో 5 రోజులు ఢిల్లీలో కూర్చొని కాంగ్రెసు కార్యసంఘమువారు ఒక తీర్మానము గావించిరి. ఈ తీర్మానమును, ఇంతకుపూర్వమే కాంగ్రెసుస్థగావించిన తీర్మానమును కాంగ్రెసు యొక్క మూలసూత్రములకును లక్ష్యాలకున్ను ఎంతవరకు సరిపోతుందనే ప్రశ్న ఏర్పడుచున్నది మూలసూత్రములను సంస్కరించే తీర్మానములను గావించుటకు కార్యవర్గమునకు ప్రసక్తిగాని, అధికారముగాని ఎట్లు వచ్చినదనియు, దానిపైన అఖిలభారత కాంగ్రెసుకార్యసంఘము తెట్టిపై ఖరిని పూనవలెననియు ప్రశ్న ఉదయించుచున్నవి.

ఇంతేగాక రాంఘర్ కాంగ్రెసులో మనము సర్వాధికారిగా ఏర్పాటుచేసిన ఏకైకనాయకునకున్ను కార్యవర్గముయొక్క మెజారిటికిని కల్గిన సిద్ధాంతభేదముల గూర్చి రాష్ట్రకాంగ్రెసు సంఘాలు తమ సేనాబలమువల్ల ప్రజాప్రతినిధులైన కాంగ్రెసు ప్రచారకులు నేటి తరుణములో తెలిపే అభిప్రాయాలకు కూడ అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులు పూనా వెళ్లేముందు తెలుసుకొనుట విధి.

కనుక వెంటనే రాష్ట్రకాంగ్రెసుసంఘముయొక్కయు, జిల్లాకు 10 మంది మించకుండా ఆహ్వానించబడిన రాష్ట్రకాంగ్రెసు ప్రచారకుల యొక్కయు, అత్యవసర సమావేశము జూలై 22 వ తారీఖులోపుగా రాష్ట్రకాంగ్రెసు సంఘ అధికారులు జరిపించుట అత్యవసరమని సూచించు ఇట్టి చరిత్రాత్మక సమస్యలను పరిష్కరింప బోవుచున్న అఖిలభారత కాంగ్రెసుసంఘ సభ్యులు అధమము తమనియోజకవర్గమైన రాష్ట్రకాంగ్రెసుసంఘముయొక్కయు, కాంగ్రెసు బలమైన శిక్షణప్రచారకులయొక్కయు తాజా అభిప్రాయము నైనా తెల్సుకోకుండా వెళ్లుట భాగ్యతాయితం కాజాలదు. కాంగ్రెసు సభ్యులకున్ను ముఖ్యంగా కాంగ్రెసునేతలు చాలా యన్నను గడపి, గడపన్ను కాంగ్రెసు ప్రచారకులకున్ను నేడు ఈ వర్కింగుకమిటీల తీర్మానానంతరము ఏర్పడిన పరిస్థితులు అగ్నిపరీక్షలాంటివి. ప్రతి కాంగ్రెసు ప్రచారకసోదరుడున్ను ఇటీవల జరిగిన రెండు వర్కింగుకమిటీల తీర్మానాలు అందుపై గాంధిచే ఇచ్చిన స్టేటుమెంటుల శ్రద్ధగాచదివి కాంగ్రెసు లక్ష్యము దేశక్షేమమును ప్రధానముగా నెంచుకొని తమస్పష్టాభిప్రాయములను, సూచనలను నాయకులకు తెల్పుటకు సిద్ధముగా నుండగోరెదను. నేడు భారత కాంగ్రెసు సమస్త రాష్ట్రకాంగ్రెసు బలగములు పరిష్కరించవలసిన తరుణ మాసన్నమైనది.

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ ఎన్నికలు

1. జిల్లా కాంగ్రెసుసంఘ సభ్యత్వమునకు పురిటిగడ్డ, కాజ నియోజకవర్గముల నామినేషనుపత్రములు బందరుజిల్లా కాంగ్రెసు కార్యాలయములో ది 21-7-40 న వుదయం 9 గం॥ మొదలు మధ్యాహ్నం 2 గం॥లవరకు తీసుకొనబడును. పరిశీలన 2 గంటలనుండి ప్రారంభింపబడును.

2. కోడూరు, తిరిమిళ నియోజకవర్గముల నామినేషనులు గుడివాడ రహదారిబంగాళాలో ది 22-7-40 న ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 2 గంటలవరకు తీసుకొనబడును. పరిశీలన మధ్యాహ్నము 2 గంటలనుండి ప్రారంభింపబడును- అని ఎన్నికోద్యోగి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రకటించుచున్నారు.

4 వ ఆంధ్రదేశ భీమా పట్టాదార్ల సభ

పై మహాసభ ఈ నెల 21-22 తేదీలను బెజవాడలో జరుగును. విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీయుత కొల్లూరు సూర్యనారాయణగుప్త, బి. ఏ., యం. యల్. ఏ. (సెంట్రలు) గారధ్యక్షత వహించెదరు.

త్రివాంద్రం, జూలై 13:—

పరమేశ్వరన్‌పిళ్లైగారు తిరువాంకూరు స్టేటు కాంగ్రెసు సభ్యత్వకు రాజీనామా ఇచ్చుటచేత, క్రిమినలులా సవరణచట్ట ప్రకారం వారికి విధించిన నిర్బంధములు తొలగింపబడెను. (అ. ప్రె.)

రంగా కేసు విచారణ

జూలై 25 వ తేదీకి వాయిదా

చెన్నపురి, జూలై 13:—

మద్రాసు చీఫ్‌ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు అబ్బాస్ అలీగారిఎదుట నేడు శ్రీ ఎన్. జి. రంగాగారి కేసుసందర్భమున ప్రాసిక్యూషను సాక్షుల క్రాసుపరీక్ష ముగిసెను. ఎ. కె. పిళ్లగారు నిందితునితరపున క్రాసుపరీక్ష సాగించిరి. కేసు మిగతావిచారణకు జూలై 25 వ తేదీకి వాయిదా వేయబడెను.

సోదాలు - అరెస్టులు

మదరాసు, జూలై 14:—

నిన్న రాత్రి సిటీ పోలీసు స్పెషలు బ్రాంచివారు మదరాసు కాంగ్రెసు సోషలిస్టుపార్టి కార్యాలయాన్ని (2/65 బ్రాడ్వే) సోదా చేసిరి. కొన్ని కాగితాలను తీసుకొని పోయినారు. పార్టి కార్యనిర్వాహక సభ్యుడు, మదరాసు పౌరహక్కుల పరిరక్షణ సంఘ కార్యదర్శి అయిన టి. ఆర్. సుబ్రహ్మణ్యంగారిని అప్పుడే అక్కడే డిఫెన్సు చట్టముక్రింద అరెస్టు చేసారు.

వాకలసేటులో గూడా నిన్న రాత్రి సోదాలు చేసారు. కొన్ని కరపత్రాలను పట్టుకున్నారు. మదరాసు ముద్రణాలయ కార్మిక సంఘ సభ్యుడైన క. మునిస్వామిగారిని అరెస్టు చేసారు.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూలై 13:—

డి. ఎం. అప్పాదురైపిళ్లగారు, టెంపరరీ డిప్యూటీ పోలీసు సూపర్నెంటు (అనంతపూరు) పెర్మనెంటు చేయబడిరి.

సి. జె. పి. సింక్లాగారు, టెంపరరీ పోలీసు డిప్యూటీ సూపర్నెంటుగారు విజయనగరంనుండి అనంతపురం మార్చబడిరి. వారిస్థానే విజయనగరంలో ఎస్. ఆర్. కృష్ణంగారు నియమింపబడిరి.

ఎం. జి. పద్మనాభ నుదల్యారుగారు, కోఆపరేటివు సొసయిటీసు డిప్యూటీ రిజిస్ట్రారు జులై 10 నుండి 20 దినములు సెలవొసంగబడిరి.

ఎ. ఎన్. అనంతినారాయణ శర్మగారు, డిప్యూటీ ఫారస్టు కన్సర్వేటరు సెలవునుండి రాగానే వేలూరు తూర్పుడివిజనులో నియమింపబడిరి.

ఆల్ ఇండియా రేడియో

జూలై 16—31 వరకు కార్యక్రమ విశేషాలు

వచ్చే మంగళవారం 16 వ తేదీనుంచి 31 దాకా ప్రకటించిన ఆల్ ఇండియా రేడియో మద్రాసుకేంద్రపు కార్యక్రమంలో ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు ప్రతిరోజు యేదో ఒక కార్యక్రమం యేర్పాటుండనే ఉంది. మన ఆంధ్రదేశాన్ని గురించి మన ఆంధ్రుల సంగీతాన్ని గురించి శ్రీ భావరాజు కృష్ణరావుగారు వచ్చే బుధవారం 2 గంటలకు ఇంగ్లీషుహైస్కూళ్లలో చదువుకొనే పిల్లలకోసం సూట్లాడుతారు. పిల్లలు తెలుసుకోవలసిన విషయాలనుగురించిన్నీ తెలుగులో ఉపన్యాసాలున్నాయి. గ్రామాలకు ప్రసారంచేసే కార్యక్రమంలో వీధినాటకాలు తోలుబొమ్మలాట లున్నాయి. కొండవీటి చరిత్రను చిన్ననాటికగా ప్రదర్శిస్తారు. ఆడవాళ్లకు ప్రత్యేకంగా తెలుగులో కార్యక్రమం ఉంది. షేకు చిన్నపీరుగారి నాగస్వరం ఈమని అచ్యుత రామశాస్త్రిగారి వీణ, ద్వారం వెంకటస్వామి నాయుడుగారి ఫిడేలు, పి. చెంచు రామయ్యగారి ఫ్లూటు, యీ పక్షంలో యేర్పాటైనాయి ఇంకా గాత్రంలో పర్వతనేని వీరయ్యచౌదరిగారు, శ్రీమతి యం. గానమోహినిగారు, నిండమూరి వరదరాజయ్యంగారు, పాడుతారు. మహారాజపురం విశ్వనాథయ్యరుగారి రీపక్షంలోనికి పాడుతారు. ఈ పక్షంలో తెలుగులో ప్రపంచ వ్యవహార వివరణను జి. వి. కృష్ణగారు గారు, నార్ల వెంకటేశ్వర్లుగారు చేస్తారు.

ఎల్లుండి మంగళవారం 6-5 గంటలకు గౌ॥ టి. పాంబయా రిగారితో శాసనసభ్యుల జీతాన్ని గురించి రేడియోసంభాషణ తెలుగులో జరుగుతుంది.

* * *

కీ॥ శే॥ సుబ్రహ్మణ్యభారతి జీవితము

రేడియో ప్రసంగము

ప్రసిద్ధ తమిళ కవిశేఖరుడున్నూ, దేశభక్తుడునయిన కీ॥ శే॥ సి. సుబ్రహ్మణ్యభారతిగారి జీవితము-సందేశములను గురించి వారి సతీమణి చెల్లమ్మాళ్ భారతిగారిచే రచింపబడిన మూడు ప్రసంగములు అఖిలభారత రేడియో మద్రాసు కేంద్రమునుండి బ్రాసుకాస్టు చేయబడును. సుబ్రహ్మణ్యభారతిగారి కోమార్తె శ్రీమతి తంగమ్మాళ్ భారతిగారు ఈ వ్యాసములను చదివెదరు. జూలై 15 తేది సాయంత్రం 7 గంటలకు మొదటివ్యాసం భారతిగారి బాల్యమును గురించి. మద్రాసులోను పాండిచేరియందును, వారు గడపిన జీవితవిశేషాలు ఆగస్టు 5 తేది రాత్రి 7 గంటలకు సెప్టెంబరు 11 తేది రాత్రి 7 గంటలకు భారతిదివ్యోత్సవమందు వారి కవితా ప్రతిభను గురించి మూడవ ఉపన్యాసము జరుగును.

కార్మిక సంఘములు

శ్రీ రాజాజీ ఉపన్యాసం

ఆస్తి సాంఘికయాజమాన్యానికిది సమయం కాదనుట

మద్రాసు, జూలై 14:—

నిన్న సాయంత్రం శ్రీయుత సి. రాజగోపాలాచారిగారు తిరువత్తూరు హైరోడ్డులోని మద్రాసు కిరసనాయిలు కార్మికసంఘ ద్వితీయ వార్షికసమావేశాన్ని ప్రారంభించేసారు. డా॥ పి. వరదరాజులునాయుడుగారు అధ్యక్షత వహించారు. పి. ఆర్. కే. శర్మగారు అతిథులకు స్వాగతమిచ్చిరి. కార్యదర్శి వార్షికనివేదికను చదివెను. బ్రిటనుకు సర్వవిధాలా యుద్ధంలో సహాయంచెయ్యాలనీ వారు భారతదేశ స్వాతంత్ర్యాన్ని ప్రకటించాలనీ అందులో పేర్కొనిరి. రాష్ట్రాలలో మళ్లీ ప్రజాప్రభుత్వాలు యెప్పుడోప్పుడుతయ్యా అని కార్మికులు కోరుచున్నారనిరి.

అంతట రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ యిట్లా చెప్పారు:—

"కార్మికసంఘాలు శాంతిపక్రమమార్గాల తమ కష్టాలను తొలగించుకోవలెను. సమ్మెలు చేయరాదు అంటే సమ్మెలు అసలే చేయరాదని కాదు. పెళ్లాము భర్తతో యెప్పుడైనా కోపం వచ్చి ఒకరోజు పస్తుండవచ్చు. అందుచేత పెండ్లి చేసుకుంది యెప్పుడు పోట్లాడటానికే అవలేదు. భార్యాభర్తలు కలిసి సంసారంచేసుకోవలసిందే. అట్లాగే యీ కార్మికసంఘాలు యజమానులకు పనివారలకు మైత్రి కెక్కువచేయటానికి తోడ్పడాలి. కార్మికులు వ్రాయను చదువను నేర్చుకొనేటట్లు యీ సంఘాలు పని చెయ్యాలి. కొంతకాలానికి యీ సంఘాలు బలపడితే ఆ సభ్యులకు ప్రత్యేకం ఆనుపత్రులను జెట్టి వారి క్షేమంకోసం పాటుపడవచ్చు."

తరువాత రాజగోపాలాచారిగారు మన దేశంలో ఆస్తి సమష్టి యాజమాన్యానికి అవకాశముందా అనే విషయాన్ని గురించి చర్చించాడు. ఇంకా మనదేశంలో ఆ పరిస్థితి రాలేదని, ఒక కుటుంబంలోనివారే పోట్లాడుకోకుండా ఉండడంలేదని, చెప్పారు. ఇంకా ఆ తత్వం యేర్పడలేదన్నారు!

"ఆతత్వం యేర్పడితే యజమానులు కార్మికులు అనేభావం ఉండనక్కరలేదు. అది యేర్పడేవరకు రెండూ రెండు ప్రదేశకట్టలుగా అనుకుంటూ దేనికి నష్టం కలిగినా నది యెండిపోతుందనే అంశాన్ని తెలుసుకొంటూ పనిచేయాలి. నీటిగొట్టాలు పెటితే గట్లు అవసరంలేదు. అట్లాగే సమష్టియాజమాన్యం ఉంటే కార్మికులు వేరు, యజమానులు వేరు అనేదిఉండదు. అయితే యింకా అటువంటిగొట్టం పెట్టటానికి సమయం రాలేదు"

అంతట రాజాజీ యీ సంఘం యీ రెండేండ్లనుంచి యజమానులతో సఖ్యంగా ఉంటున్నందుకు అభినందిస్తూ చందాలు సక్రమంగా యియ్యటం చాలా అవసరమన్నారు. కార్మికులు తమ ధర్మాలను బాగా నిర్వర్తిస్తుండవలెను. త్రాగుడు మానేయవలెను. అందుకు చాంచల్యంకలిగినా అవైపు పోకుండా మనస్సును నిలుపుకోవలెను. అప్పు చేయరాదు. కార్మికులకు ప్రతివారంగాని, పక్షానికొకసారిగాని వేతనాలు యిస్తుంటే అప్పు చేయనవసరముండదు. వస్తురూపంగా గూడా యీయవచ్చు. అప్పుడు తాగటాని కవకాశమే ఉండదు. అప్పు యియ్యటంవిషయంలోను, అప్పుచేయటం విషయంలోనుగూడా ఒకశాసనం చేయాలనుకొనిరి గాని అదికాకముందే ఉద్యోగాలు వదిలేయవలసివచ్చింది.- అని చెప్పుముగించిరి.

అధ్యక్షుడు చివరకు మాట్లాడుతూ ఢిల్లీలో కాంగ్రెసును వర్కింగుకమిటీ చేసినతీర్మానాన్ని ప్రశంసిస్తూ రేపు వైస్రాయి భారతస్వాతంత్ర్య ప్రకటనచేస్తే వెంటనే భారతీయులు లక్షలలోనిది సైన్యంలో చేరటానికి ధనసహాయం చేయటానికి ముందుకు వస్తారని చెప్పిరి. కార్మికులు ఆకపరం వస్తే తమయిండ్లను కుటుంబాలను రక్షించటం నేర్చుకోవలె ననిరి.

బర్మా షెలు ఆయిలు కంపెనీ లేబరు ఆఫీసరు అలెగ్జాండరుగారు మాట్లాడుతూ ఉపన్యాసకులు చెప్పినవిషయాన్ని కార్మికులు గ్రహింపవలసిందని తాను మాటిచ్చినవలసిందని కోరారు. పి. ఆర్. కే. శర్మగారు వందనా లర్పిస్తూ తుదకు ప్రజాస్వామ్యమే విజయం జెందుతుందనే ఆశయాన్ని తెలిపారు.

శత్రుకంపెనీల ఆస్తి

కంట్రోలరుస్వాధీనము దుంచుట

సిమ్లా, జూలై 13:—

మద్రాసులోనున్న మార్టిన్ కంపెనీ బొంబాయిలో ఫ్యూనిక్ కంపెనీకి సంబంధించిన స్టోరుపుపాపు, సిమ్లాలో రెంజాసాలుగారి స్టోరుపుపాపు, బొంబాయిలో ఇటలీ దేశస్థులకు ఏ. కొంబాగారి హోటెలఅంగట్లు,వీటికి సంబంధించిన స్థిరచరాస్తులను ఇండియా ప్రభుత్వంవారు తమ ఉద్యోగియ సుకంట్రోలరు స్వాధీనము దుంచిరి. (అ. ప్రె)

రుమేనియాలో భయం తగ్గినది

బుకారెస్టు, జూలై 13:—

ఇటీవల సమీకరణ మొనర్చబడిన రుమేనియా సైన్యములలో చాలభాగము సోమవారమునుండి యు తిరిగి ఇండ్లకు పంపివేయబడునని దెలియుచున్నది. (రూటరు)

ఆసియా ఖండమునకు మన్రోసిద్ధాంతం పనికిరాదు

చాంగ్‌కైషేక్ సేనాని ప్రకటన

సంయుక్త రాష్ట్రాలు జపాను ఆక్రమణల నిరోధించాలి

లండను, జూలై 13:—

చాంగ్‌కైషేక్ సేనాని చైనాయందలి కుమింగటాంగ్ పక్ష సలహాసంఘపు కేంద్రకార్యవర్గముయొక్క యేడవ సర్వసభ్య సమావేశమునందు ప్రసంగించుచు - ఆసియాఖండమునకు మన్రోసిద్ధాంతమును ప్రతిపాదించుచు ఆరిటాసేనాని (జపాను) గావించిన ప్రకటనను తీవ్రముగ ఖండించి అమెరికా సంయుక్తరాష్ట్రములు జపానుదురాక్రమణల నిరోధించునను ఆశయమును వెలిబుచ్చెను.

"మన్రో సిద్ధాంతము అమెరికాఖండమునకు పరిపోవచ్చును. కాని వర్తమాన కాలపరిస్థితులయందు శాశ్వతమగు ప్రపంచశాంతిని భద్రపరింపవలెననినయెడల కేవలము ప్రాంతికములు రక్షణ ప్రయత్నములపద్ధతిని వదలి, ప్రపంచమునందన్నిజాతులకును వర్తించు సమష్టిరక్షణసిద్ధాంతముల ననుసరింపవలెను." అని చాంగ్‌కైషేక్ సేనాని నుడివెను.

ఐరోపా పునర్నిర్మాణం

నాజీల ఉద్దేశాలు

చిన్నరాష్ట్రాలు కన్నిటికి జర్మనీరక్షణ

బర్లిన్, జూలై 13:—

సంగ్రామ విజయానంతరం, ఐరోపాఖండమును, నాజీ లేవిధంగా పునర్నిర్మాణ మొనర్పదలచిరో చూచాయగా తెలియజేయుచు, బోర్సెన్ జీటంగ అను పత్రిక ఒక వ్యాసమును ప్రకటించింది.

"జర్మనుప్రభుత్వముయొక్క నాయకత్వముక్రింద, రక్షణక్రింద నుండుట, ఐరోపా ఖండములోని చిన్నరాష్ట్రములు ఆత్మగౌరవమున కేమాత్రమును భంగకరముగాదు. ఐరోపాఖండం చాలా చిన్నది. దానిని మరీ చిన్నచిన్న రాష్ట్రాలుగా ముక్కలుచేసి పరస్పర కలహాలలో నిమగ్నమై యుండునట్లుచేయుట క్షేమకరంగాదు. ఈ అంతఃకలహములవలన ప్రపంచములో ఐరోపాఖండముయొక్క ఉన్నతస్థితికి ముప్పు గలిగింప గూడదు. (రూటరు)

శత్రుప్రతిఘటనదీక్ష

గాలీసేనాని ప్రసంగము

(రూటరు)

లండను, జూలై 13:—

ఇవాళరాత్రి ఫ్రెంచి భాషలో రేడియో ప్రసంగమొనర్చుచూ, ఏక్షణముజైవాసరే శేలమీద ఆకాశంలో, సముద్రంమీద పోరాడగలిగినంత పెద్దసైన్యము తన అధికారంలో ఉన్నదని గాసేనాని తెలిపెను. యుద్ధసాగేకొద్ది ఈసైన్యము ఇంకా ఎక్కువ అనునట శ్రమతం సందేహము లేదు విజయము ఫ్రెంచి సైనికుల సహాయంతో సంపాదించబడును ఫ్రాన్సు ప్రజాలారా! శత్రువును ఓడించుటకు మనకు సాధ్యమైన దంతయు కార్యరూపంగా గాని తటస్థంగా గాని చేయుట మన ఉద్దేశంగా ఉండవలెను. మన నాయకుల చేత నానితేనమువల మనము జర్మను యంత్ర బలమునకు ఒప్పజెప్పబడితిమి ఆ యుద్ధక్షేత్రముతో ప్రపంచము ముగిసిపోలేదు. మన బ్రిటిషు మిత్రులు సముద్రాధికారం కలిగియున్నారు. ప్రతిదినము ఆకాశమున అధికారం సంపాదించి, మరింత బలిష్ఠము కానున్నారు. శత్రువుల తన యిరుగు పొరుగు వారిని చాలా మందిని జయించగలిగాను. కాని, ప్రతి అడుగూ అతనికి మరింత కఠిన కార్యము సమీపమును చున్నది. నిర్బంధింపబడిన ఫ్రాన్సు కూడా, పరులపక్షమై, దోచబడిన ఫ్రాన్సు గూడా, ఓటమి లాగల ఆటను అడుట లేదు." అని అతడు చెప్పెను.

కొన్ని ఫ్రెంచి రేవులు

అడ్మిరలు డార్లానుగారి అధీనమునకు

(రూటరు)

బెర్లిను, జూలై 13:—

సీనునదీముఖము మొదట బిడస్సోరావరకు, ముఖ్యంగా నాంటేసు,బోర్డోరూవెనులో, నున్న ఫ్రెంచిసముద్ర, నదీరేవులున్నూ, మధ్యధరా సముద్రము, ఉత్తరాఫ్రికాలో నున్న ఫ్రెంచి రేవులున్నూ అడ్మిరలు డార్లానుగారి అధీనమున నుంచబడినవని జెనీవానుండి అధికార జర్మను వార్తాసంఘమునకు వార్తవచ్చినది.

ఫ్రెంచిక్రూయిజరు స్వాధీనపరచుకొని మార్టినిక్ చేరుట

బెర్లిను, జూలై 13:—

ఫ్రెంచిక్రూయిజరు "ఎమిలీబెర్టిను" (కూ॥ 86 టన్నులు) నోవాస్కోటియాలోని హాలిఫాక్సులోనుండి రక్షకుడను తప్పించుకొని, మార్టినిక్ (ఫ్రెంచిదీవి) చేరినదని జర్మనువార్తాసంఘము చెప్పుచున్నది. (రూటరు)

బ్రిటిషు ప్రభుత్వమువారి ధర్మము

విజయనగరం మహారాజకుమార్‌గారి హెచ్చరిక

వెంటనే స్వపరిపాలనము ప్రకటింపవలెననుట

కాశీ (టపాద్వారా)

సం॥ రా॥ శాసనసభ్యుడగు శ్రీ మహారాజకుమార్ సర్ విజయగారు, అనగా విజయనగరం కుమార్ మహారాజుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: —

ఇటీవల కీమ్లాలో జరిగిన సంభాషణలవలన కాంగ్రెసువారు పట్టి తీర్మానమునుచేయ వీలయ్యెను. ఈ నిర్ణయము చేయుటలో కాంగ్రెసువారు ప్రశంసనీయమగు అనుకూలభావము ప్రదర్శించిరి. ఇందువలన బ్రిటిషువారు సైతికముగా గర్వింపవలసిన యొక భాగ్యతి యేర్పడుచున్నది ఎట్టి స్థితులలోను బ్రిటిషువారు ఈ భాగ్యతనుండి తొలగరాదు. బ్రిటిషువారు తరుణముతప్పి ప్రవర్తించుట మంచిది కాదు భారతదేశము తన్ను దాను పరిపాలించుకొనునని పూనా అ. భా. కా. కమిటీకి పూర్వమే ఇంగ్లండు ప్రకటింపవలెను. నాజీలను ఓడించి జయము చూరగొనుటకు బ్రిటిషువారు ప్రయత్నించుచున్నారు. ఇయిట్లుండినను, భారతదేశము, తన యిష్టప్రకారము ఆంగ్లదేశమునకు తోడ్పడుచున్నదను మాట నాజీలపై పెద్దబాంబు వేటువలె పనిచేయును. మాటలకై మనము పోరాడకుండెదము గాక! అచ్చపు అధినివేశ ప్రతిప్రత్తికి స్వాతంత్ర్యము నురియొక పేరేగాని అన్యము గాదు. బ్రిటిషువారు యింతగా చెప్పుచుండిన అధినివేశ ప్రతిప్రత్తి నిజమైన అధినివేశ ప్రతిప్రత్తియే యనుచో వారామాట చెప్పదగును గదా? చెప్పినంతనే భారతీయులందరు యుద్ధ కార్యమున బ్రిటిషు వారికి తమ యావచ్చక్తులతోడ్పడెదరు. (అ. ప్రె)

గొడ్డుకత్తితో హత్యచేయుట

కటికవానిని అరెస్టుచేసిరి

నంద్యాల, జూలై 12 —

ఇచ్చటి మ్యునిసిపల్ మాంసపు మార్కెట్టునందు గొడ్డుమాంసమును విక్రయించు అంగడి చెంత మార్కెట్టు గదు ఫీజును వసూలుజేయు కంట్రాక్టుకు సంబంధించిన నోటీసులో అను అతనికిన్ని, గొడ్డు మాంసము విక్రయించుపెద్దకటికదాదేసాబ్ అను నతనికిన్ని నేటి సాయంత్రము గది బాడుగ వసూలు సందర్భమున వాగ్వాదము తీవ్రరూపం నొంది మాంసము నరకు కత్తితో దాదాసాబు, నోటీసులోను తలపైని కొట్టి పరుగెత్తెననియు, తత్ఫలితముగా తీవ్రగాయ పొందిన వెంటనే మునిసిపల్ ఆసుపత్రికి అతనిని చేర్చిరి. గాని అనంతరము కొన్ని నిమిషములకే నోటీసులో మరణించెను.

నంద్యాల టౌన్ స్టేషను తాలూకా పోలీసు స్టేషనుల సబ్ యిన్స్పెక్టర్లును, డిప్యూటి పోలీసు సూపరింటెండెంటుగారును వెంటనే ఆస్థలమున కరుదెంచి విచారణ గావించిరి అచ్చటినుండి పరుగెత్తియుండిన దాదేసాహెబును పోలీసువారు అరెస్టుజేసి రిమాండునందుంచియున్నారు. మిగత విచారణను పోలీసువారు గావించుచున్నారు. (స్వ. వి.)

నల్లమందుతిని ఆత్మహత్య

భీమవరం, జూలై 13:— ముప్పది సంవత్సరములవయస్సుగల జనపరెడ్డి సూరన్న అనే తెలగయువకుడు నల్లమందుతిని ఆత్మహత్య గావించుకొనెను. ఇతడు భీమవరం గవర్నమెంటు హాస్పిటలులో నీరు తెచ్చేవుమనిషి. అయిదున్నాడు భీమవరం స్టేషనరీ సబ్ మేజస్ట్రేటుగారైన పి పి బలియస్సుగారు డైయింగు డిక్లరేషను రికార్డుచేసినారు. ఏవో కుటుంబ చిక్కులవల్ల జీవితముపట్ల విరక్తిచెంది ఈ ఆత్మహత్య చేసికొన్నట్లు తెలుస్తుంది. ఈ రోజు పువయం హాస్పటలు డాక్టరుగారు పోస్టుమార్టం చేసినారు. (స్వ. వి.)

డామాక్రసు, జూలై 12 —

సమీపప్రాంతములోని కొన్ని రిజర్వు సైనికదళములను ఇంటికి పంపివేయవలసినదని ఫ్రెంచి హైకమాండువారు ఉత్తరువుచేసిరి. (రూటరు)

కాథలిక్కులు-

పెటెయిను ప్రభుత్వము గుర్తింపు

లండను, జూలై 13 —

పెట్టుమిన్పైను రోమన్ కాథల

ఆంధ్రదేశవార్తలు

హైదరాబాదు

జూలై 10:— డిస్ట్రిక్టు మేజస్ట్రేటుకోర్టు హాలునందు సికింద్రాబాదు యుద్ధపత్రికా సమితి మీటింగు డిస్ట్రిక్టు మేజస్ట్రేటుగారైన కాప్టన్ రస్టన్ గారి అధ్యక్షతన జరిగెను.

ప్రజలయొద్దనుండి వచ్చువుత్తరములలో పనిమాలలోని, హోటలులోని వైద్యసుప్రయోగములు ౫౦౦౦ కౌర్డు చేయబడుచున్నవని తెలియజేయుచుండిరి. వారికి తమధన్యవాదములు దెల్పిరి.

రేపటినుంచి బోర్డువారు ఒక వైద్యసుప్రయోగమును యేర్పాటుచేయుటకు నిశ్చయించినారు. అందుచే ప్రతిసాయంకాలము కంటోన్మెంటుబోర్డు పార్కులో తగినసరంజామాయములు చేయబడును. ప్రయోగము ప్రతిరోజు సాయంకాలము 6 గంll మొదలు గం 9-15 వరకు నుండును.

బోర్డువారు చేసివ్యయప్రయాసకు ధన్యవాదములు సమర్పింపబడెను. ఈ యేర్పాట్లవలన బోర్డువారికి రూ 6000 ఖర్చుఅగును.

హైదరాబాదు సమస్యలను తెలుసుకొనుటకు పండితి జవహరిలాల్ గారిచే పంపబడిన పండితి ద్వారకానాథ్ కర్మ్రాగారు ఆదివారమునాడు నవాబు బహదూరు యారజంగారిని కలుసుకొని 1 గం. మాట్లాడిరి. ఈ రోజున నవాబు కనల్ యారజంగు బహదూరుగారిని కలుసుకొన బోవుచున్నారు. వారితో జాగీరుదారుల కార్యములను సరించి మాట్లాడుదురుగని తెలియుచున్నది. రేపు నవాబు బహదూరు యారజంగగారితో భుజించుదురు.

అఖిలభారత మహేశ్వరీ కార్యసంఘ సమావేశము జూలై 7, 8 వ తేదీలలో ఆకోలా యందు శ్రీయుత రామకిషన్ భూత్ గారి అధ్యక్షతక్రింద జరిగెను. ఉత్తరహిందూస్థానమున ముఖ్యముగా మార్వాడీ సింధు, మధ్య పరగణాలయందు మహేశ్వరీ కాన్ఫరెన్సును గురించి ప్రోపగాండా జేయుటకు ఆ సమావేశమువారు నిశ్చయించిరి. ఇట్లు ప్రోపగాండా జేయుటకు 7,000 రూ. మంజూరు జేసిరి. మార్వాడి మతస్థులందు ప్రదేశములను సంచారము జేయుటకు ఆ సంఘమువారు నిశ్చయించిరి.

(స్వ. వి.)

నంద్యాల

జూలై 11:—కలకత్తాయందుండు హాల్ వెల్ స్మారకచిహ్నము భారతీయులయొక్కయు, ముఖ్యముగా భారతదేశ మహమ్మదీయుల యొక్కయు జాతీయగౌరవమునకుకళంక మాపాదించుచున్నదనియు, ఆ చిహ్నమునకు కారణముగా నారోపింపబడిన "కలకత్తా చీకటిగది" చర్య అసత్యమని జేయుచరిత్రకారులు నిరూపించియున్నారనియు, అందుచే ఆ స్మారకచిహ్నమును వెంటనే తొలగించి ఆ ఆందోళన సందర్భమున నిర్బంధింపబడిన సత్యాగ్రహుల నెల్లరను వెంటనే విడుదలజేసి, ప్రస్తుత క్లిష్టసమయమున దేశీయుల అభిమానమునకు పాత్రులు గావలసినదని బెంగాలు ప్రభుత్వమువారిని కోరుటకుగాను, స్థానిక అంజుమాన్ ఇస్లామియా అధ్యక్షులును, పురపాలకసంఘ సభ్యులును అగు శ్రీయుత దాదేభాయ్ షిరాని సాహెబుగారు, స్థానిక పురపాలకసంఘమునకు ఒక తీర్మానమును నోటీసిచ్చియున్నారు.

కర్నూలుజిల్లా ముస్లిం అజాదు మహాసభను యీ నెలాఖరున జరుపుటకు ఏర్పాట్లు గావింపబడుచున్నవి. కంభంవాస్తవ్యులగు శ్రీయుతులు యస్. యం. కె. బియాబాని సాహెబుగారు యిచ్చటి మహమ్మదీయప్రముఖులను సందర్శించి మహాసభకు సంబంధించిన విషయములను చర్చించిరి.

స్థానికముస్లిం ప్రముఖుల సమావేశ మొకటి నిన్నటిసాయంత్రము శ్రీయుత దాదేభాయిషిరాని గారి అధ్యక్షతను జరుపబడెను. దేశస్వాతంత్ర్యమువలన వుచితకీర్తిని బాల్గాని మహమ్మదీయుల హక్కులను సంరక్షించుకొనుటకుగూర్చి శ్రీయుత కబీయాబాని సాహెబుగారు వుపన్యసించి యిచ్చట కర్నూలుజిల్లా ముస్లిం అజాదు మహాసభ జరుపుటకును పలువురు మహమ్మదీయ నాయకుల నాహ్వానించుటకును తీర్మానించిరి సభాధ్యక్షతను శ్రీయుతులు గౌస్ జేసు, మహమ్మదు షాఫి, భాషీర్ అహమ్మదు సయ్యదుగార్లు సేర్లు సూచింపబడెను. ఉత్తర యిండియానుండి కొందరు ఉలేమాప్రముఖులను గూడ్చి ఆహ్వానించుటకును నిశ్చయించిరి.

శ్రీయుతులు దాదేభాయి షిరానిగారు అధ్యక్షులుగను డా. జమాల్ జేసుగారు కార్యదర్శిగను గల యొక ఆహ్వానసంఘము ఏర్పరుపబడెను.

పై మహాసభకై జిల్లా అన్నిప్రాంతములందును ప్రచారమొనర్చ శ్రీయుత బిరూబానిసాహెబుగారు పర్యటన మొనర్చుచున్నారు. (స్వ. వి.)

సామర్లకోట

జూలై 11:— సామర్లకోట పట్టణకాంగ్రెసు సంఘము శ్రీ గుడ్డుంపూడి సత్యనారాయణ, బి. యల్. గారి యధ్యక్షతను సమావేశమై సామర్లకోట పంచాయితీబోర్డువారు ప్రస్తుతము తేడియోను నిర్మించిన స్థలమునుండి సామర్లకోట ప్రజల కంగుబాటులో లేనట్టన్నీ, గ్రామ నివర భాగములో నున్నట్టన్నీ పంచాయితీ బోర్డు ఆఫీసులోనికి పశనాలయమును మార్చుటను గర్హించుచున్నారు.- అని తీర్మానించిరి. డి. యస్. అంశు ఏ. కంపెనీ కార్మికసభ్యులు కూడ పైవిధముగ తీర్మానము గావించిరి.

(ఒ. వి.)

చిత్తూరు

జూలై 11:— మునిసిపల్ ఛైర్మన్, శ్రీ జి. సరవప్ప నాయుడుగారికి ప్రభుత్వము గారు రావుసాహెబు బిరుదము నిచ్చినందులకు వారి గౌరవార్థమై యీరాత్రి సాయంత్రము 5 ఘంటలకు మునిసిపల్ ఉద్యోగస్థులు అల్పాహారవిందు జేసిరి.

ఆవిందునకు కలెక్టరు ఖాన్ బహదూర్ జానాన్ హుసేన్ గారు డాక్టరు అనంతయ్య జి. ఎమ్. ఓ. గారు, రావుసాహెబు శ్రీ వేంకటరమణయ్యగారు, సైన్ ఛైర్మన్ శ్రీ కృష్ణస్వామిరావు మొదలగు మునిసిపల్ కౌన్సిలర్లు, తదితరులున్ను వచ్చియుండిరి.

సిమ్మట దైవప్రార్థనతో కలెక్టరుగారియధ్యక్షతక్రింద సభ జరిగెను. మునిసిపల్ కమిషనరుగారు ఛైర్మన్ గారి గుణముల కొనియాడి వినతిపత్రము నర్పించిరి. అందులకు తన విధమున ఛైర్మన్ గారు బదులొసంగుచు మునిసిపల్ సిబ్బందికి వందనముల నర్పించిరి.

కడపట కలెక్టరుగారు మాట్లాడుచు శ్రీ సరవప్పనాయుడుగారు రన్నివిషయములలోను తన తోడూడా పాటుపడుచు వారి ధర్మముల జక్కగ పెంపొర్చుచున్నారనియు, నట్టి వారికి బిరుదు మొసంగుట న్యాయమునిన్ని చెప్పి శ్రీ నాయుడుగారి ప్రజాసేవను ప్రశంసించిరి.

హెడ్డాఫీసర్ శ్రీ నరసింహముగారి వందనములతో సభ పూర్తికాబడెను.

* * *

పుంగనూరువాస్తవ్యుడు శెట్టి మునిస్వామి అనువాడు దుర్నడవడితో నుండిన తన భార్య కట్టి విషయములో ప్రవర్తించవలసినదని పలుమారు పద్యబద్ధుల చెప్పియుండెడి వినక అక్రమముగా నే ప్రవర్తించుండినందున కోపముతో జూన్ నెల 5 తేదీ నాడు హత్యచేసెనని ఆరోపింపబడెను. అటుపై మునిస్వామి పోలీసువారిచే చారి చేయబడి క్రిందికోర్టులో నేరము చేసినట్లు ఒప్పుకొనెను.

ముద్దాయి మొన్నటిదినము జిల్లా జడ్జిగారి యెదుట విచారింపబడెను.

రోషములో ముద్దాయి హత్యచేసినాడని తలచి జడ్జి, న్యూసామ్, ఐ. సి. ఎస్. గారు ముద్దాయికి ద్వీపాంతరశిక్ష విధించిరి.

తిరుపతికి సమీపములో నుండు మల్లానుంట గ్రామములోని ఇమామ్‌సాహెబు, అసక్ సాహెబు, పిర్లకు నంజభూములకు కౌలువసూలిని పారించు గ్రామతోటిదైన బక్కగానికిన్ని కౌలువసూలివిషయమై కలహము లేర్పడినందున సదరుతోటి, బక్కగాడు ఏప్రిల్ నెల 8 వ తేదినాడు సదరుకౌలువసూలు క్రమముగా జగడమునకు వచ్చిన ఇమామ్‌సాహెబును పారతో కొట్టి హత్యచేసి పారిపోవునానని గాయపడినట్లు, ఆరోపింపబడి సదరుతోటి అరెస్టుకాబడి యీ దినము జడ్జిగారియెదుట విచారించబడి 18 నెలలు కఠినశిక్ష విధింపబడెను.

ప్రొద్దుటూరు

జూలై 11:— ఈజిల్లా కలెక్టరు శ్రీ టి. శివశంకరు ఐ. సి. యస్. గారు 3 దినములుగా నిన్నటి మకాముజేయుచు, మునిసిపల్ పీథులను తనిఖీజేయుచున్నారు. ప్రజా సంఘాధ్యక్షులు శ్రీ హనుమంతరావుగారు యీమధ్య వరదలవలన శ్రీరాముల పేటకు దక్షిణపేటకు గలిగిన నష్టము కలెక్టరువారికి తెలియ ప్రదేశములకు పిలుచుకొని పోయి చూపించిరి. ఇప్పుడు విధింపబడిన (టెబర్ మోటు పన్ను) "బాసుజేయు పన్ను" ఇచ్చటివారు భరింపలేరు. వరదలవలన గలిగిన నష్టములకే చాల బీదలై యున్నారని తెలిపి, ప్రజల తరపున నొకఅర్జీ వారికిచ్చియున్నారు. మదూరుకొలవలనుండా నీరు చక్కగ తూములనుండా పోనందులకు కర్నూలు యెక్జిక్యుటివు యింజనీరుకు వ్రాసి కనుగొందునని ప్రజలకు తెలిపియున్నాడు. ఇచ్చటి పురప్రముఖులనేకులతో మాట్లాడినట్లు తెలియుచున్నది.

బెజవాడ, సత్యనారాయణపురంవాస్తవ్యులగు బ్రహ్మశ్రీ సిరిపురపు విశ్వేశ్వరరావుగారు యీ పురం మునిసిపల్ చేర్మన్ శ్రీ కొప్పరపు సుబ్బయ్యశెట్టి గారి నీలిమందు అంగడివద్ద శ్రీమదాంధ్ర మహాభారతము పురాణ కాలక్షేపము జేయుచున్నారు.

నిజాంపట్నం

జూలై 10:-నిన్నటిదినం జరిగిన యీ పట్టణ కాంగ్రెసుసంఘ ఎన్నికలలో యీ క్రింది కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనబడెను. అధ్యక్షులు శ్రీ చావలి బాలసుందరంగారు, కార్యదర్శి శ్రీ కే. నారాయణరావుగారు, సభ్యులు-1. ఆ. నరసింహారావు, 2 కే. బోతరాజు, 3 టి. శ్రీరాములూర్తి, 4. టి. వీరాస్వామి, 5. జానాబ్ షేకు ఇబ్రహీం సాహెబుగార్లు

శ్రీ వాణీనికేతన గ్రంథాలయ కార్యనిర్వాహక వర్గము నేటిసాయంకాలము సమావేశమై కొంతకాలము చర్చజరిపి శుదకు నూతనవర్గము ఎన్నుకొను అధికారము. గ్రంథాలయాధ్యక్షులగు శ్రీ కొల్లిపర రజతగిరిపతిరావుగారి కొసంగుచు నొక తీర్మానముజేసిరి. (ఒ వి)

పెనుకొండ

జూలై 10:—శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీ పై. కృష్ణయ్యగార్లు ఫారెస్టు పంచాయితీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

ఈతాలూకాకు చేరిన, అడదాకలగల్లిక్షేత్రిన తాండానాయకులను, ఉష్కర్ నాయక్, దర్గానాయక్, అనువారలు తమ మతస్థులలోని కొట్లాటలు తీర్చువిషయములో, హిందూపురం తాలూకా నాగినాయనిచెర్వు తాండానాయకులైన చాంప్లా నాయకునిమీద, యీయారి బాయింటు మేజస్ట్రేటుగారి కోర్టులో సెక్షన్ 500 ఐ. పి. సి. క్రింద కేసుపెట్టిరి.

పైకేసు విచారణ జరుగుచున్నది. (స్వ. వి.)

నంద్యాల

జూలై 7:— కర్నూలుజిల్లా ట్రాఫిక్ కంట్రోలుబోర్డు సమావేశము కోయిలకుంట్ల తాలూకాయందలి దొర్నిపాడు గ్రామమున నిన్నటిదినము జిల్లాకలెక్టరుగారగు శ్రీ మహమ్మదు సాయుయూస్ ఐ. సి. యస్. గారి అధ్యక్షతను జరుపబడెను.

జిల్లాయందు మోటారుబస్సుల వేగపరిమితి గంట 1 కి 25 మైళ్లను మార్చి 30 మైళ్లకు నిర్ణయించిరి కోయిలకుంట్లనుండి ప్యాపలిగ్రామమునకు ఒక కొత్తబస్సును నడుప శాంక్షనుజేసిరి. మార్కాపురంనుండి మాచర్లకు నడుప నుద్దేశించియుండిన బస్సుకు గుంటూరుజిల్లాయందు లయిసెన్సు యివ్వబడినందున అబస్సును మార్కాపురంనుండి పుల్లలచెర్వు గ్రామమునకు నడుప అంగీకరించిరి. నంద్యాలనుండి నొస్సంకు యింకొకబస్సునుపయోగపడ శాంక్షనుజేసిరి. ప్రతియొక్క మోటారు బస్సునకును నిప్పు ఆర్పుయంత్రము నుంచవలసినదనుచు సెంట్రల్ ట్రాఫిక్కు కంట్రోలుబోర్డువారి వుత్తర్వులను ఆలోచించి రికార్డు జేసిరి.

దొర్నిపాడుగ్రామమునందు క్రొత్తగా నిర్మింపబడిన పోలీసుక్వార్టర్సు ప్రారంభోత్సవము నిన్నటిసాయంత్రమున జిల్లాకలెక్టరుగారగు శ్రీ మహమ్మదు హుసయూన్ గారు జరిపిరి. ఆగ్రామమున పోలీసుస్టేషనును ఏర్పాటుచేయుట కగల కారణములనుగూర్చి జిల్లా పోలీసుసూపరింటెండెంటుగారగు శ్రీ యం. కరీముల్లాబేగుగారు ప్రసంగించిరి. నంద్యాల సబ్‌కలెక్టరుగారగు శ్రీ హెచ్. ఏ. అయ్యర్ ఐ. సి. యస్. గారును, శ్రీ జి. వెంకటరెడ్డి, యం. యల్. ఏ. గారును, జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గారును హాజరైయుండిరి.

దాదాపు గత రెండుసంవత్సరాల నుండియు నంద్యాల పోలీసుడివిజనుక్రిందకు జేర్పబడియుండిన మార్కాపురంను తిరుగా పోలీసుడివిజనుగా విభజించప్రభుత్వమువా రాలోచించుచున్నారని తెలియవచ్చుచున్నది. (స్వ. వి.)

జూలై 8:— బెజవాడ ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ ఆర్గనైజరగు శ్రీయుత ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు గతవారమున కర్నూలు, నందికొట్కూరు, ఆత్మకూరు, వెలుగోడు మున్నగు గ్రామములను దర్శించి ఆప్రాంతముల నిర్వహింపబడుచుండు హిందీప్రచారపర్యవేక్షణ మొనర్చిరి. రాష్ట్ర హిందీప్రచార సంఘమునకు 16 మంది సభ్యులుగా జేర్పించిరి. హిందీప్రచార నిధికి దాదాపు రు 40 ల విరాళముల ప్రోగుజేసిరి.

కర్నూలుజిల్లా హిందీ ప్రేమమండలి అధ్యక్షులగు శ్రీయుత జి. వెంకటరెడ్డి యం. యల్. ఏ. గారును శ్రీ రాజగోపాలకృష్ణయ్యగారివెంట కర్నూలున కరిగి విరాళముల ప్రోగుజేయుటలో మిక్కిలి దోడ్పడిరి.

కర్నూలుజిల్లాయందు ఎందరు హిందీ "రాష్ట్రభాష", "విశారద" పరీక్షలందు వుత్తీర్ణులై యుండినదియు, వారి చిరునామాలతో సహా కర్నూలుజిల్లా హిందీ ప్రేమమండలికార్యదర్శిగారగు శ్రీయుత జి. పుల్లన్న బి. ఏ. ఎల్. టి. నంద్యాల - గారికి తెలియబర్చవలసినదిగా ప్రకటించుచున్నారు.

ఈపురమున నివసుగార్డుల సేర్పరుప ప్రయత్నములు జరుగుచున్నవి. యీ సందర్భమునే పోలీసు డిప్యూటి సూపరింటెండెంటుగారగు శ్రీ ఏ. కృష్ణస్వామి అయ్యర్ గారును, సర్కిలు యిన్‌స్పెక్టరుగారగు శ్రీ యం. జగన్నాథము అయ్యంగారుగారును, నిన్నటి సాయంత్రము శాంతపురప్రముఖుల దగ్గిరచి, సివిక్ గార్డుల సేర్పరుచుటనుగూర్చి చర్చించిరి. యీపురమునకు ఆరు యూనిట్లను ఏర్పరుప నుద్దేశించియున్నారనియు, ప్రస్తుత మునకు 4 యూనిట్లకు జేరియుంటున్నారనియు దెల్పబడుచున్నది. ఒక్కొక్క యూనిటునందు పదిమందియు, వారిపై ఒక దళాధికారియు నుందురట. (స్వ. వి.)

పామర్రు

జూలై 10:— పామర్రు సమితివారి యాజమాన్యమున, శ్రీ దిట్టకవి పూర్ణచంద్రరావుగారి అధ్యక్షతను ది 7-7-40 ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఒక సాధారణ సమావేశము జరిగి, "భారతదేశ రాజ్యాంగ పురోభివృద్ధికి ప్రజాపరిషత్తు లేక ప్రజాప్రతినిధి సభయే అత్యావశ్యకమనీయము- అనియు బొంబయి హైకోర్టు వారు మద్యపాన చట్టము విషయములో కావించిన తీర్పునకు విచారము తెల్పుచును తీర్మానములు చేసిరి. (ఒ. వి.)

రేపల్లె

జూలై 10:— నిన్న ఉదయం రేపల్లెతాలూకా ఆఫీసుబద్ద ఒకమనిషి ఆకస్మాత్తుగా చనిపోయినాడు. అతను ఏగ్రామస్థుడైనది ఏకులస్థుడైనది తెలియలేదు. కొంతసేపు పాముకాటువలన చనిపోయినాడని అనుకొనుచున్నారు. సాయంత్రము వరకు ఎవరైనది గుర్తుపట్టలేదు. శవముయొక్క ఫోటోను తీయించి పోలీసువారు పంచాయితీచేసి శవమును పరీక్షనిమిత్తం హాస్పిటలుకు పంపిరి.

భట్టిప్రోలు యం. యస్. యం. రయిల్వే ప్యాసెంజరు హాలును పెద్దదిచేయునని పురజనులు కోరుచూ రయిల్వే అధికారులకు చాలాసార్లు మహజర్లు పంపిరి. నిన్న చాలామంది సమావేశమై యీసంవత్సరము అయినా ప్యాసెంజరు హాలును పెద్దదిచేయించుమని అధికారులను కోరుచూ తీర్మానించిరి. (స్వ. వి.)

నెల్లూరు

జూలై 10:— నెల్లూరులో వినాయకసినిమా హాలు ప్రాపయిటరు శ్రీ యతిరాజు రంగయ్యగారు భోజకాళిదాసు సినిమా ప్రదర్శించి వచ్చిన పైకమును యుద్ధనిధికి యిచ్చిరి. (స్వ. వి.)

భీమునిపట్టణము

జూలై 8:-శ్రీ సరస్వతీసమాజ సాంవత్సరిక సభ 7 వ తేదిని శ్రీ కే. శామ్యుయల్ గారి అధ్యక్షతను జరిగెను. కార్యదర్శి సాంవత్సరిక రిపోర్టు జమాఖర్చుల ప్రణాళిక ఆడిటురిపోర్టు 1940-41 సంll బడ్జెట్టు అంచనా లెక్కలు ఆమోదింపబడెను. సముద్రపు టొడ్డున నొక్కస్థలమును సమాజము బిల్డింగు కట్టుట నిమిత్తము ఆలీసేమను డాంక్షను చేయుచో గవర్నమెంటువారు సంపిన ఆర్డరు రికార్డు చేయబడెను. బిల్డింగును, కట్టుటకు అంచనా లెక్కలు ఆమోదింపబడెను. బిల్డింగు కట్టుటకు తణిఖిచేయుటకు నొక ఉపసంఘము ఏర్పాటు చేయబడెను. 1940-41 సంll కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడెను. శ్రీ చిలకా రాజగోపాలరావునాయుడుగారు అధ్యక్షులుగను శ్రీ యం. కే. ఆర్. దీక్షితులుగారు కార్యదర్శిగను జె. సి. హెచ్. రామారావుగారు సహాయ కార్యదర్శిగను తిరిగి మూడవసారి ఏకగ్రీవముగా నెన్నుకొనబడిరి.

ఎలక్ట్రిజు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ సి. నరసింహారావుపంతులుగారిని విజయనగరంకు బదిలీ చేసిరి. ఎలక్ట్రికల్ సూపర్‌వైజరు శ్రీ సుందరేశనుగారిని ఇక్కడనుండి బదిలీచేసిరి. స్థానిక లైయినింగ స్కూలులలో 7 సంll నుండి ప్రధానోపాధ్యాయులుగా నున్న శ్రీ పి. వెంకట్రావుపంతులుగారిని కనిగిరి లైయినింగు స్కూలునకు బదిలీచేసిరి. నేటిదినమున వీరు ఛార్జి లొప్పగించిరి. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం

జూలై 10:— తాడేపల్లిగూడెం పంచాయితీ బోర్డు అధ్యక్షుడు కోడే నారయ్యనాయుడుగారి పరిపాలన తమకు సంతృప్తికరముగా లేకుండుటచే రాజీనామా యిస్తున్నామని సభ్యులు వైరాజు రామరాజు, బొండపల్లి అయోధ్యరామయ్యగార్లు రాజీలేఖ లంపిరి. మరొక సభ్యుడు రెడ్డి కూర్మయ్యగారు వరుసగా మూడు మీటింగులకు రానందున సభ్యత్వము రద్దయినది.

బ్రిటిషు ప్రభుత్వానికీ, యుద్ధప్రచారానికి ప్రతికూలప్రచారము గల సైక్లోస్టైలు కరపత్రాలు, నోటీసులు గణపవరం, దండాగర్ర, తాడేపల్లిగూడెం మొదలగు గ్రామాల్లో తాడేపల్లిగూడెంతాలూకా కాన్యూనిస్టుపార్టీవారి ప్రకటనలు విరివిగా అనేక స్థలాల్లో కనిపించినవట. తాడేపల్లిగూడెంలో చాలా గోడలమీద కూడ వ్యతిరేక ప్రచారవిషయాలు వ్రాసినారు.

నిన్న కైకరముగ్రామమున మల్లీ 30 యిళ్లు కాలిపోయినవి. యిందులో ధాన్యపుకొట్లు కూడ ఉన్నవట. స్వల్పముగా పశువులు కాలెనట. మొత్తము నష్టము నాలుగు వేల రూపాయలు అంచనా వేయబడెను.

క్రిందటి బుధవారమునాడు 50 యిండ్లు కాలిపోయిన పీగ్రామమునసే. (స్వ. వి.)

పాలకొల్లు

జూలై 10:— స్థానిక పంచాయితీ బోర్డులో ఖాళీఅయిన 6 స్థానములకు సభ్యుల ఎన్నిక యీ ఉదయం గం 11 లకు నర్సాపురం తాలూకా తహశీల్దారుగారు మున్సిపల్ ఆఫీసులో జరిపిరి. యీ దినువారు హెచ్చు మెజారిటీతో గెలుపొందినట్లు తహశీల్దారుగారు ప్రకటించిరి. రేపాక రంగనాయకులుగారు, మామిడి శ్రీరంగనాయకులు, ఇమ్మడి సత్యనారాయణ, గుణ్ణం పరశురామయ్య, కొకుల నారాయణమూర్తి, తోట బుల్లిస్వామి. (స్వ. వి.)

పులివెందుల

జూలై 10:— ఈగ్రామపు బలిజ సంఘము వారు 8-7-40 నాడు సమావేశమై యీక్రింది తీర్మానము గావించిరి.

ప్రస్తుతం జరుగుచుండు మహాసంగ్రామమున బ్రిటిషు ప్రభుత్వమువారికి జయము చేకూర్చునట్లు మొదట భగవంతునికి ప్రార్థనలు జరుపబడెను.

అనంతరము దొరతనమువారు తెలగలకు (బలిజలకు) హైస్కూల్ తరగతులలో పూర్తి జీతము వసూలు చేయవలయునని ప్రకటించిన యుత్తరువును గురించి తమ విచారమును తెలుపుచు, ఇట్టి యుత్తరువుచే అన్ని విషయములలోను వెనుకబడియున్న యిట్టిజిల్లాలలోని బలిజ బీదబాలురకు విద్యాగంధములేక పూర్తిగా వెనుకబడి చెడవలసి వచ్చుచున్నది.

కనుక చాలకాలముగ అర్థజీతముచే విద్యార్థిని చేసి పొట్టపోసికొనుచున్న బలిజబీదబాలురపై కరుణవహించి దొరతనమువారు మరల బలిజబీదబాలురనుండి యర్థజీతము వసూలు చేయునట్లు ఉత్తరువును పాలించుచు వెనుకబడియున్న బలిజసంఘముల నుద్ధరించవలయు నని ప్రార్థించుచు తీర్మానించుచున్నారు.

ఈ దినము 11 గంటలకు ఈయూరి లోకల్ ఫండ్ డిస్పెన్సరీలో కాంపౌండరుగా నుండిన జె. జోసఫ్ అనువతడు సదరు ఆస్పత్రివార్డు అటెండర్ లక్ష్మమ్మ అను నామెను ఏ కారణము చేతనో ఆస్పత్రివెనుకభాగమున కత్తితో పొడిచి క్రింద పడవైచి చిత్రవధచేయుచుండు సమయమున లోపల పనిమీదనున్న డాక్టరుగారికి తెలిసి పరుగెత్తివచ్చి చిత్రవధనుండి తప్పించినట్లున్ను సదరు జోసఫ్ నేరుగా పోలీసుస్టేషనుకువెళ్లి పట్టుపడినట్లు తెలియుచున్నది. అటెండర్ లక్ష్మమ్మ చావలేదుగాని ఆస్పత్రిలో చికిత్సపొందుచున్నది. తక్కిన మామూలు విచారణలన్నియు జరుపబడుచున్నవి.

* * *

ఈ దినము సాయంకాలము 6-30 లకు స్థానికోన్నత పాఠశాలా భవనమున శ్రీమతి, ఉడిపి రుక్మిణీబాయ్‌గారు పాటకచ్చేరీ జరిపి సభాసదుల యామోదమును బడసిరి. పురప్రముఖులును రాజకీయోద్యోగులును పలువురు విచ్చేసియుండిరి. (స్వ. వి)

కడప

జూలై 10:— జిల్లా యుద్ధసంఘము కడప జిల్లా మేజస్ట్రేటుగారైన శ్రీ. టి. శివశంకర్ గారి అధ్యక్షతక్రింద సమావేశమాయెను. జిల్లాలో యుండు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, వారి వారి రెవిన్యూ డివిజనులలో డివిజనల్ యుద్ధసంఘములు ఏర్పాటు చేయవలెననియు, అట్టి సంఘముల అధ్యక్షులు, కార్యదర్శులు జిల్లా సంఘముయొక్క ఎక్స్-అఫీషియో మెంబర్లుగా పరిగణింపబడు ననియు, డివిజనల్ కమిటీలు, జిల్లా కమిటీ వారి యాజమాన్యముక్రింద పని చేయవలెననియు, వివిధశాఖలకు సంబంధించిన అధికారులు, వారిక్రింద పనిచేయుసిబ్బందులను, రు 100-లకు తక్కువజీతములను, పుచ్చుకొనువారిని, ప్రతినెలలోను ఒక్కదినం జీతము ఇవ్వవలెనని విజ్ఞాపనము గావింపవలెననియు, రు 100 లు అంతకన్న ఎక్కువ ఉపకార వేతనము పుచ్చుకొను వారి వారి పెన్షన్‌లో ఒక్కదినం పెన్షన్ ఇవ్వవలెననియు, రు 100- లకు తక్కువ పెన్షన్ పుచ్చుకొనువారు 1/2 దినం పెన్షన్ ఇవ్వవలెననియు, ధనవంతులు యుద్ధబుణపత్రములను కొనునట్లు ప్రోత్సహింపవలెననియు, ప్రతి సినిమావారు రోజుకు రు 1- ఇవ్వవలెననియు, ఇంకంటాక్సు చెల్లించువారు ధారాళముగా విరాళము లొసగవలెనని ప్రోత్సహింపవలెననియు; కొందరు కమిటీలుగా చేరి ప్రతి గృహం జల్లి విరాళాలు వసూలు చేయవలెననియు, దానముచేయు హుండీ పెట్టెలు ప్రభుత్వ కార్యాలయాలలోను, ఇతర ముఖ్య స్థలములలోను ఉంచవలెననియు, విజ్ఞాపనలను చేయవలెనను తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. (స్వ. వి.)

రాజోలు

జూలై 11:— నిన్న సాయంకాలము మద్రాసు శాసనసభ అధ్యక్షులు గౌll బులుసు సాంబమూర్తిగారి గౌరవార్థమై రాజోలు పంచాయితీ బోర్డు ప్రసిడెంటు పి. ఎస్. వి. సూర్యారావుగారు విందును ఏర్పాటుచేసిరి. విందుతరువాతి పంచాయితీ బోర్డు సాంబమూర్తిగారికి ఆహ్వాన పత్రమును సమర్పించెను. సాంబమూర్తిగారు దానికి సమాధానము చెప్పుచు తాను మద్రాసు సభకు స్వీకరుగా నుండినప్పుడు నిష్పక్షపాతముగను, స్వతంత్రముగను, కఱకుగనుండెననియు, అట్లు ఉండకపోయిన యెడల శాసనసభాధ్యక్షులను కాపాడుట కష్టమనియు, శాసనసభకు అతిథులుగ వచ్చి, చూచిన బ్రిటిషు పార్లమెంటు సభ్యుడు సామ్యూలు, ఇ. రాఘవేంద్రరావుగార్లు మెప్పులనుబడసితినని నుడివిరి. అట్లు వక్తగా నిర్వర్తించుటయందు తనగొప్పతన మేమియు లేదనియు, తూర్పుగోదావరి జిల్లా మహాశక్తియే కారణ మనిరి. (స్వ. వి.)

కొణకంచి

జూలై 11:— మూగ్రామ కాంగ్రెసు సంఘ పక్షమునను ఫార్వర్డ్ బ్లాకు సంఘపక్షమునను గాంధిమైదానములో నిన్నసాయంత్రం 6 గంటలకు శ్రీ మందడపు బాలవీరరాఘవయ్యగారి అధ్యక్షతక్రింద శ్రీసుబాసుచంద్రబోసుగారి అరెస్టుకు, అసమ్మతి తెల్పుటకు బహిరంగసభ జరుపబడెను. శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి, అనుముల రామగోవిందశర్మగార్లు ప్రస్తుత రాజకీయ పరిస్థితిగూర్చియు శ్రీ దేశబాంధవ సుబాసుచంద్రబోసుగారిని ప్రభుత్వమువారు అరెస్టు చేసినదానినిగూర్చియు, ఉపన్యసించిరి. పిమ్మట అధ్యక్షులు శ్రీసుబాసుచంద్రబోసుగారిని ప్రభుత్వమువారు అరెస్టుచేసినందులకు అసమ్మతితీర్మానమును ప్రతిపాదించగా, ఏకగ్రీవముగా ఆమోదించిరి. (ఒ. వి.)

మదనపల్లి

జూలై 10:— మదనపల్లిలో నాలుగైదు రోజులనుంచి అమ్మవారు పోయుచున్నది. అప్పారావు వీధిలో జాస్తిగ ఉంది. పంచాయితీ బోర్డువారు ఈవిషయమై తనశ్రద్ధ తీసికొనుచున్నారు.

ఉపాధ్యాయ సంఘానికి శ్రీ. సి. యస్. త్రిలోకిశర్ ఎం. ఏ. గారిని అధ్యక్షునిగను శ్రీ. ఆర్. రామచంద్రరావు, బి. ఏ. ఎల్. టి. హైస్కూలు హెడ్ మాస్టరుగారిని ఉపాధ్యక్షునిగను ఎన్నుకొనిరి. కార్యదర్శి విషయమై కొంత చిక్కు ఏర్పడి మరల సమావేశమై ఎన్నుకొనేలాగున తీర్మానింపబడగ, సమావేశము ముగిసెను.

మదనపల్లి సబ్‌కలెక్టరు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్. గారు సెలవుపై వెళ్లగ వారిస్థానే శ్రీ. యం. శేషాద్రి ఐ. సి. యస్. గారు వచ్చి చార్జి పుచ్చుకొనిరి. (స్వ. వి.)

కర్నూలు

జూలై 10:— కర్నూలు రెడ్‌క్రాసు సంఘముయొక్క స్త్రీసభ్యులెల్లరు మొన్న సాయంత్రం కోట్సు హైస్కూలుహాలులో సమావేశమై మదరాసు లోకల్‌బోర్డు, మునిసిపాలిటీల యిన్‌స్పెక్టరు కర్నూలు పురపాలక సంఘము శిశుసంరక్షణ కేంద్రమునకు యిచ్చుచున్న విరాళము యివ్వవలదని యుత్తరువు చేసినందులకు తమ అసమ్మతి తెలుపుచు, సదరు ఉత్తరువును వెంటనే రద్దు చేయవలెనని కోరుచు తీర్మానము గావించిరి. సమావేశమునకు జిల్లా కలెక్టరు భార్య అధ్యక్షత వహించెను.

కర్నూలు పట్టణములో తమవులకు గర్భిణీ స్త్రీలకు కావలసిన సహాయము చేయుచున్న యీ కేంద్రము తప్ప మరియొకటిలేదుగాన జిల్లా రెడ్‌క్రాసు సంఘము, రాష్ట్ర రెడ్‌క్రాసు సంఘము యీ విషయమై తనశ్రద్ధ తీసుకొనవలెనని కోరుచు మరియొక తీర్మానము కూడ గావింపబడెను. (స్వ. వి)

ఆహార పదార్థములు

ధరల సలహాకమిటీ నిర్ణయించిన వెలలపట్టిక

ధరల సలహాకమిటీ జూలై 11 వ తేదీని సభలో మదరాసు నగరమున ముఖ్యమైన ఆహార పదార్థముల కనీసపు వెలలు యీ క్రింది విధముగా నిర్ణయించినది.

(1) రంగూను పచ్చిబియ్యము ఒక రూపాయకు 5¾ ప

బ్రిటను - జపాను
ఒడంబడిక

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూలై 14 తేది ఆదివారము

రాచకీయాలకు పత్రికల ప్రచారం
ఎంత అవసరమో
వ్యాపారానికి అంతఅవసరమే!

హిట్లరు ముందెత్తు

స్టాలిను తన పశ్చిమసరహద్దును బలపరచుకొనుట

(నర్ జార్జిడఫ్-సదర్లాండు, డన్బారు)

ఫ్రాన్సు యూరపుపటమునుండి ఇంచుమించు తుడిచివేయబడినది. నాజీ - ఫాసిస్టు ఆశలకు ఫ్రెంచి వలస సామ్రాజ్యము ఇక నేమాత్రము ప్రబలమైన ఆటంకము కాదు. సరళతలేని సిమెంటులాంటి మనస్తత్వమునిండ ఆధారపడిన మాయని బ్బరము ఫ్రాన్సును నాశనమైనదని పల్పినది; హోలెండ్రు ముఖమున వ్రాయబడిన తంత్రిపాఠములను వారి అధికారవర్గమువారు లెక్కసేయు లేదు. పశ్చిమోత్తర యూరపులోని చిన్నరాజ్యములు తామురాలిపోవువరకు తాటస్థ్యమునే దొంగయిసుకపై నిలచుండినవి. బాల్కనుల మొదలు తూర్పు పరశునున్న తటస్థ రాజ్యములు చెంగిజ్ ఖాను నాటినుండి తుల లేని నాశనబలముయొక్క ఉపద్రవానికి లోబడియున్నది. అందులో కొన్ని హిట్లరుశక్తికి వశీకరమై పోయినవి. తక్కినవి బహుశా మాయప్రచారము చేదుర్బలులై ఎటు తిరుగునో చెప్పలేని స్టాలిను సహాయమును ఆకాంక్షించుచున్నవి.

తర్వాత లక్ష్యము బ్రిటనా?

హిట్లరుకు ఉపక్రమణశక్తి యున్నది. ఏమరిపింపుటలో అతడు దిట్ట. కాని, ప్రపంచాధికారమును కోరి తూర్పు వైపు సాగుతాడనుటకంటె అతడు బ్రిటిషు ద్వీపములను తనలక్ష్యమున పెట్టుకొంటాడనుటసబబు.

తూర్పువైపున తనకు గల ఆశలను హిట్లరు ఏ మాత్రం దాచిపెట్టుకొనలేదని గమనిస్తే, బాల్కనులలో స్టాలిను వేసినయెత్తు ఏమంతకీడనుకొనునట్లుగ తోచలేదు. నాజీ-సోవియటు ఒడంబడిక ప్రకారము, రష్యా తనసరిహద్దులు యించుమించు పోలెండులోని కర్జను పంక్తిని ఉంచుకొని, తూర్పు బాల్టికు రాజ్యములపై మిలిటరీ ప్రాబల్యము సంపాదించుకొని, కరేలియనుద్వీపకల్పమును జయించినది. జర్మనీ మరొకవైపు మరలియుండే అవకాశాన్ని స్టాలినుస్థితీసుకొని బెసరేబియా,బుకోవినాపై దూకాడు. ఈవిధంగ తనపశ్చిమసరిహద్దున సాధ్యమైనంత బలిష్ఠమైన తాంత్రికస్థానమును పొందుటకు ఒకటే విధముగ రష్యా ప్రయత్నించినది. ఫ్రెంచి వ్యవహారము వల్ల అది కొంత త్వరగా సాగినది.

జర్మనీకి నూనెసరఫరా

అయినా, రష్యా దౌష్ట్యమువల్ల గాని, బాల్కనులలో ముందు జరుగబోవు వ్యవహారములవల్ల గాని సోవియటుసు జర్మనీకి తగాదా కలుగనున్నదని అనుకోవడం తప్పు. దక్షిణ పోలెండు నూనెబావులను తన స్వాధీనంలోనే ఉంచుకొనుటగాక, ఇప్పుడు రుమేనియా నూనెనైతే జర్మనీకివెళ్లే ఒక కూర్గమును స్టాలిను తన ప్రేలీక్రిందికి తెచ్చుకొనియున్నాడు. పూర్వంవలెనే జర్మనీరుమేనియానుండి నూనె తెప్పించుకొను ఘనుడని అనుకొనవచ్చును. ఈ సప్లయి అందు బాటులోనున్న యానములబట్టి పరిమితమగును. ఈ విధంగా 12 మాసాలలో డీసెలు నూనెతో సహా జర్మనీ పొంద గలిగేది 10 లక్షల టన్నులని అంచనా వేయబడుచున్నది.

సోవియటు ఇప్పుడు ఏమి చేసినా సరే దాని సంగతి తర్వాత చూస్తాము, అని జర్మనీ అనుకొనవచ్చును. కొన్ని నెలల క్రింద సహింపరానిదని మనులోని అనుకొనియుండు రష్యాచర్యను ఇటలీ ఒప్పుకొనుట బట్టి ఇటలీ జర్మనీకి ఎంతవరకు లొంగియున్నదో స్పష్టమగుచున్నది.

గాలీ సేనానితో చేరి, ఫ్రెంచి వలసరాజ్యాధికారులు పోరాడ కుండునట్లుగా ఇటలీ యుద్ధవిరామ మరకులు ఎక్కువ, ఒత్తిడి లేకుండినవి. అవి సహకరించే సూచన మాయమైనది.

స్పెయిను

దీర్ఘశాంతి అవసరమని ఫ్రాంకోకు స్పష్టంగా తెలుసు కాబట్టి, స్పెయిను తటస్థంగా ఉంచడమే అతని విధానము కాని, జర్మను సైన్యములు ఇప్పుడు స్పానిషు సరిహద్దున నున్నవి. దేశంలోనున్న అనేకనాజీల ఒత్తిడిని అవి మరింత బలపరచగలవు. భవిష్యత్తు సరించిన సూచన అననుకూలంగా నున్నది.

తూర్పు మధ్యధరాసముద్రములో బ్రిటిషు నౌకాదళమును, వేవెలు సేనాని సైన్యములను దిట్టముగా నిలచియున్నవి. సిరియాగాని, లెబనన్‌నుగాని శత్రుదేశము ఉంచుకొననీయమని బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన స్పష్టంగా తెలిపినది. తాము రక్షిస్తామన్న తూర్పు దేశాలపై దాడి తీయడానికి వాటిని సైనిక కేంద్రములుగా వినియోగించుకొననీయమని కూడ వారు తెలిపియున్నారు.

ఇది టర్కీ చేసిన ప్రకటన ననుసరించియున్నది. దీనిని ఆదేశము ఆమోదించుననుటలో సందేహములేదు.

సూయను

మధ్యధరాసముద్రములో యుద్ధవ్యవహారము తీవ్రతరమగుట తప్పదు. ఇప్పుడు కాని, ఇంకకొన్నాళ్లకుగాని, హైఫాను, ఇరాకు నూనెకొళాయికి సిరియా, ట్రిపాలీలోనున్న కొసలను స్వాధీనపరచుకొనడానికిగాను, నాజీ ఫాసిస్టు బృందము సూయజు కాలవపై దెబ్బతీయునని అనుకొనవచ్చును. బ్రిటిషు ఆర్థికయుద్ధములో నూనెను బంధించివేయుట బలిష్ఠమైన ఆయుధము. జర్మనీకి, ఇటలీకి నిలవఉండే సరుకు ఎండిపోవ ప్రారంభించినప్పుడు, వారు ముట్టడిని భగ్నమైనా చేయాలి, లేదా కాళ్లు చేతులు కదలక కూర్చోవాలి బ్రిటనుకు సముద్రాధికారమున్నది. కాబట్టి నూనె మార్గములను తనకు తెరచిపెట్టుకొని, తన శత్రువులకు లేకుండ చేస్తున్నది.

జపాను

మార్గప్రాధ్యమున, జపాను తనచేయి చూపించినది. బర్మా, హాంకాంగు మార్గమున వైనాకు సామానులు పంపుట మానవలసినదని బ్రిటిషు ప్రభుత్వమును కోరినది. ఇది ఇప్పుడు లండను లో ఆలోచనలో నున్నది. అదే సమయమున అంతటి కోర్కెలనే చంకిను ప్రభుత్వమునకు సరఫరాచేస్తూయున్న ఇండోచైనాలోని ఫ్రెంచి అధికారులను కోరినది. అవి అంగీకరించేటట్లు చూడడానికి అధికారబృందమును పంపినది. సాయుధ దౌర్జన్యం క్రింద దిగితే ఫ్రెంచి సర్వసేనాని ప్రతిఘటింపవచ్చును. కాని, ఆ అధికారిని పెటెయిను ప్రభుత్వము పుచ్చుకొనక పోవచ్చును. కాబట్టి వ్యవహారము చిక్కుగా నున్నది.

మార్షలు పెటేను అధైర్యము

నష్టజాతకములు గుణించే స్వభావము

రెండవకర్తి అయిరోపా సంగ్రామకాలమందు ఫ్రాన్సు ప్రెసిడెంటు గానుండిన పాయింకేరు గారు "విజయము- యుద్ధనిరాసము" అను గ్రంథమును వ్రాసిరి. ఆ గ్రంథమునుగూర్చి "బాస్టరు సేవనలు జీవంను" అను జర్నలు పత్రికలో యిటీవల ప్రకటింపబడిన యొక వ్యాసములో యీక్రిందివిషయములు వ్రాయబడెను:—

ఫ్రాన్సు జర్మనీకి లొంగిపోవుటకు అంగీకరించిన ప్రస్తుతపు ఫ్రాన్సు ప్రధానియును సర్వాధికారియును అగు పెటేను గారు సహజసిద్ధంగా విషమ వ్యవహార పరిస్థితులలో ఎప్పుడున్ను విషాద హృదయులై అధైర్యమును చూపుచుండెడి స్వభావము గలవారు.

వెనుకటి అయిరోపా సంగ్రామ కాలమందు 1918 సం॥ మార్చి 14 తేదిన ఫ్రాన్సు ప్రధానియగు క్లెమెన్సోగారు కాంపినీ (అరణ్యమునందు పెటేనుగారి పిరికితనమునకు పెటేనుగారిని నీవాట్లు పెట్టియుండిరి. బ్రిటిషువారు తప్పు ఓడిపోతారనియు ఓడిపోయినవెంటనే యుద్ధము వ్యర్థప్రయత్నమనవని పెటేనుగారు అప్పుడు క్లెమెన్సోగారితో నష్టజాతకం గణించి చెప్పియుండిరి.

మార్షలు పెటేనుగారు చాలా నిరుత్సాహంగా మాట్లాడుచున్నారని అప్పట్లో ఫ్రెంచి సర్వసేనానిగా నుండిన మార్షలుఫోకుగారు క్లెమెంసోగారితో చెప్పియుండిరి.

పెటేనుగారినిగూర్చి చెప్పుచు పాయింకేరుగారు యిట్లనిరి:— పెటేనుగారికి ప్రతివిషయంలోను అమంగళమే కన్పిస్తు ఉంటుంది. అందువల్ల చాలా విపరీతమైన ఉత్తరువులను జారీ చేస్తుంటాడు.

అయిరోపాఖండంలో ఫ్రాన్సు ఎక్కువబలంగల రాజ్యంకాదనియు జర్మనుల ఏలుబడిక్రింద ఉండవలసిన చిన్నరాజ్యమనియు పెటేనుగారికి ఒకభావము ఏర్పడియున్నది. 1918 సంవత్సరంలోకూడా ఫ్రాన్సు ఓడిపోయినదనియే ఆయన చెప్పెను. ఈమాట ఎంతనిజమైనదో యీపర్యాయము జర్మనికి ఫ్రాన్సులో ఓడియుండదగిన రాజ్యమనే భావముగూడా అంతటి సత్యమైనదే యగును.

చెవులులేవు - కాని, చెవుడు లేదు

ముక్కుతో వినే వింతవ్యక్తి

పెషావరు, జూలై 8:—

హెరల్డ్ పత్రిక పయాన్ కల్లాహిరాఅనే గ్రామవాసి అబ్దుర్‌రహమాన్ కుమారుడు నజార్ మహమ్మద్ అనునతడు పుట్టుకలోనే చెవులు లేకుండా పుట్టాడు. చెవులేకాదు కర్ణరంధ్రాలు కూడా లేవు. అయినా చెవుడులేదతనికి ప్రతి శబ్దమూ చక్కగా వినిపిస్తుంది.

హెరల్డ్‌లో డాక్టరు లంతా ఈమనిషిని పరీక్షించి, చెవులు లేకపోయినా, చెవుల పని ముక్కే నిర్వర్తిస్తున్నదని తేల్చారు.

దానిమ్మనుండి రంగుల ఉత్పత్తి

పారిశ్రామికపరిశోధకుని సూచన

కలకత్తా, జూలయి 12:—

దానిమ్మరసమును దేశీయరంగులు చేయు సూచన అమలుపరుపబడుచో దానిమ్మసండ్ల ఖరీదు పెరుగుట నిశ్చయము. ముఖ్యమైన పనులకు 'మినరల్ ఖాకీని' ఉంచుకొనవలసియుండుటచేత దేశీయరంగులను దానిస్థానే నుపయోగించు విషయము పరిశీలింపబడుచుండెనని ఇండియాగవర్నమెంటువారి బట్టలమిల్లుల డైరెక్టరు మిల్లులవారికి తెలియజేసెను. దానిమ్మరసముతో మినరల్ ఖాకీస్థానే ఉపయోగపడే వస్తువును చేయుటకు సైంటిఫిక్ ఇండస్ట్రియలు బోర్డు డైరెక్టర్ భాట్‌నగర్‌గారు రోకవ్యాపము వ్రాసి పంపిరి. (అ. ప్రె.)

దానిమ్మనుండి రంగుల ఉత్పత్తి

పారిశ్రామికపరిశోధకుని సూచన

కలకత్తా, జూలయి 12:—

దానిమ్మరసమును దేశీయరంగులు చేయు సూచన అమలుపరుపబడుచో దానిమ్మసండ్ల ఖరీదు పెరుగుట నిశ్చయము. ముఖ్యమైన పనులకు 'మినరల్ ఖాకీని' ఉంచుకొనవలసియుండుటచేత దేశీయరంగులను దానిస్థానే నుపయోగించు విషయము పరిశీలింపబడుచుండెనని ఇండియాగవర్నమెంటువారి బట్టలమిల్లుల డైరెక్టరు మిల్లులవారికి తెలియజేసెను. దానిమ్మరసముతో మినరల్ ఖాకీస్థానే ఉపయోగపడే వస్తువును చేయుటకు సైంటిఫిక్ ఇండస్ట్రియలు బోర్డు డైరెక్టర్ భాట్‌నగర్‌గారు రోకవ్యాపము వ్రాసి పంపిరి. (అ. ప్రె.)

గుంటూరు గ్రొత్త బిషపుగారికి గుంటూరు స్టేషనులో సన్మానము

కె. ఎస్. మూర్తిగారు
బి. ఎ. ఎం. ఎస్. సి. ఎ. ఐ. సి.

లివర్పూలు విశ్వవిద్యాలయమునందు ఉన్నత విద్య నభ్యసించి యీవారం మదరాసునకు మరలి వచ్చిన ఆంధ్రులు.



కె. అహోబిలరావుగారు
వయస్సు, 8 అడుగులు ఎత్తు, 30 పౌనుల బరువుగల వీరు ప్రస్తుతం ఆంధ్రదేశంలో సంచారం చేయుచున్నారు.

కాంగ్రెస్ కోర్కె నంగీకరించుచో!

10 లక్షల మంది సిక్కులను సప్లయిచేయు సూచన

మాస్టరు తారాసింగు వాగ్దానము

పెషావరు, జూలై 13:—

ప్రభుత్వమువారు కాంగ్రెసువారి కోర్కె నంగీకరించుచో ఇంగ్లాండు విజయమునకు కారణభూతులగు 10 లక్షల మంది సిక్కు యోధులను తాను సప్లయి చేయగలడని పెషావరులో ఖాల్సా దివానులో నుపన్యసించుచు శిరోమణి సరుద్వారా ప్రబంధ కమిటీ అధ్యక్షుడగు మాస్టరు తారాసింగుగారు చెప్పిరి.

దేశములో ఏకమత్యముండవలసిన ఆవశ్యకతను ఆయన స్పష్టపరచి, పాకిస్థానును, ఖాలిస్థానము తీవ్రముగా నిరసించెను. మహమ్మదీయరాజ్యములగను, సిక్కు రాజ్యములగను దేశమును విభజించుట యెంతియు అనర్థమని ఆయన చెప్పెను. సిక్కులలో పలుపబడిలేని అమాయకులు ఖాలిస్థాను ఆందోళన ప్రారంభించెననియు యట్టి సంకుచితదృష్టి సిక్కుల కెన్నడును లేకుండెననియు ఆయన చెప్పెను. ఒక రాజ్యము అస్తమించుచున్న స్థితిలో అధర్మము ప్రబలగా సిక్కులు రాజ్యము స్థాపించి 125 సంవత్సరములు రాజ్యము చేసిరనియు, మానవసేవయే సిక్కుమత ధర్మమనియు ఆయన సప్రమాణముగా ఋజువుచేసెను. సరిహద్దుదుండగీండ్రపై తీవ్రచర్య గయికొన వలెనని ఆయన కోరెను.

తరువాత తారాసింగుగారు కెషేరా, హస్సన్ అబుదాలు అను చోట్లకు వెళ్లిరి. (అ. ప్రె.)

కాంగ్రెసు అధ్యక్షునికి జిన్నా ప్రత్యుత్తరము

అసఫాలీగారి తీవ్రఖండనము

నాయకత్వమునుండి జిన్నాను తొలగింపవలసిన ఆవశ్యకత

న్యూఢిల్లీ, జూలై 13:—

కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్‌కలమ్ ఆజదుగారికి జిన్నాగారొసంగిన ప్రత్యుత్తరము కడుంగడు శోచనీయము, మర్యాదావిరహితము నని భారతశాసనసభ్యుడగు అసఫాలీగారు ఒక ప్రకటనలో చెప్పియున్నాడు. జిన్నాగారి ప్రకటనమునకు దుఃఖింపనివారెవ్వరు నుండరనియు, తన ప్రతిష్ఠ తగ్గిపోయెనని గ్రహించి యితరులను తట్టుటవలన తిరిగి ప్రతిష్ఠ సంపాదింప జిన్నాగారు తలచుచుండెనని అసఫాలీగా రనుచున్నారు. ఒక్క జిన్నాగారి వైఖరి మూలముననే భారత రాజకీయస్థితి అధ్వాన్నముగా నున్నదనియు, జిన్నాగారి వైఖరిని యింకా సెన్నాళ్లు సహింపదగునో లీగునందలి సరసులగువారు నిర్ణయించుకొనవలసియున్నదనియు అసఫాలీగా రనుచున్నారు.

కాంగ్రెసుకును లీగుకును విభేదములను తొలగింప మౌలానా అజదుగారి కంటె యెక్కువగా ప్రయత్నించినవారు లేరు. ఇప్పుడుగూడ మిత్రత్వమునకై ప్రయత్నింపబడెను. జిన్నాగారు దానిని నిరాకరించుట మాత్రమేగాక అధ్యక్షుని తూలనాడిరి. కావున యెప్పటికిని ఒడంబడిక సాధ్యము కాకుండ ఆయన చేసెను. తిరిగి కవాటె మెప్పుడును అయనకు తెరవపబడదు. లీగుకు యెల్లప్పుడును నది తెరువబడియే యుండును. లీగు కార్యవర్గముద్వారా త్వరలో లీగు తన ప్రజాప్రతినిధి స్వరూపమును తిరిగి ప్రతిష్ఠించుకొననిచో ప్రజాహిత జీవనమునుండి సంపూర్ణముగా తుడిచివేయబడును- అని అసఫాలీగా రనుచున్నారు. (అ. ప్రె.)

నౌకా వ్యవహారములు

ఇటాలియను డిస్ట్రాయరు ముంచబడుట

బ్రిటిషు యుద్ధనావలకు నష్టము కలుగలేదు

(రూటరు)

లండను, జూలై 13:—

ఒక ఇటాలియను డిస్ట్రాయరు ముంచబడినది, అందులోని నావికులు రక్షింపబడిరి, అని రోమురేడియో తెలుపుచున్నది.

బ్రిటిషు యుద్ధనావలకు నష్టము కలుగలేదు.

ఇవాళటి జర్మను, ఇటాలియను రేడియో వార్తలలో బ్రిటిషు యుద్ధనావలు హుడ్ ఆర్కురాయలు చెడిపోయి, డాకులలోనున్నవని చెప్పబడినది. యథార్థంలో, జూలై 9 న ఈయుద్ధనావలు ఇటాలియను విమానములను ఎదిరించి పోరాడినప్పుడు వీటికేమాత్రం నష్టము కలుగలేదని లండనులో సాధికారంగా తెలుపబడుచున్నది. ఆపోరాటములో ఇటాలియనువిమానములు వేసిన బాంబులు కొద్దిలో తప్పిపోయినవి, చెబ్బతగలలేదు, జననష్టము కలుగలేదు, అని అక్కడి బ్రిటిషు నాయకుడు తెలిపెను. ఓరాను యుద్ధంలో హుడ్ చెడిపోయింది. ఇక కొంతకాలమువరకు పనికిరాదు, అని జూలై 7 న జర్మనులు ప్రకటించారు. కాని, రెండురోజుల తర్వాతనే అది పోరాటంలో పాల్గొనకపోలేదు. ఇవాళకూడా అలానే ప్రకటించినా, అవసరము వచ్చినప్పుడు ఆ నావ యుద్ధానికి దిగమానదు.

పశ్చిమ జర్మనీలో తిరిగి ప్రజలు చేరుతున్నారు

బర్లిను, జూలై 13:—

యుద్ధసమయంలో ఖాళీచేయబడిన జర్మనీ యందలి పశ్చిమప్రాంతాలకు అధికారులు తిరిగి ప్రజలనుపంపి భర్తీ చేయుచున్నారు. ఈ విధముగ తిరిగి పంపబడువారిలో - కృషీవలులు కార్మికులు వర్తకులు మొదటివారు. ప్రభుత్వోద్యోగులు పురపాలక సిబ్బందులు తరువాత వచ్చి చేరును. తరువాత నాజీపక్షపు కార్యనిర్వాహక వర్గములు అరుదెంచి మిగిలిన తరగతుల ప్రజలందరును తిరిగివచ్చుట కవసరమగు ఏర్పాటులొనర్చి సహాయముచేయుగురు. (రూటరు)

అస్ట్రేలియాలో ప్రజలు సైన్యములో విపరీతముగ చేరుచుండుట

లండను, జూలై 13:—

అస్ట్రేలియాలో ప్రజలు సైన్యములోనికి కుప్పతెప్పలుగావచ్చి చేరుచున్నారు. అందుచే ఇదివర కనుకొన్నదానికంటె చాల ఎక్కువ సైనిక శిబిరముల నేర్పరుపవలసివచ్చెనని సిడ్నీ రేడియో స్టేషనువార్త తెలుపుచున్నది.

న్యూజిలాండు వేల్పునకు మూడు డివిజనులకు సరిపోవు సైనికులు చేరిరి. నౌకాదళమునకు 2వేల మందిని చేర్చుచున్నారు. (రూటరు)

బ్రిటనునుండి బిడ్డలనుముందుకాపాడండి

సం. రా. నౌకల కంతకంటె వరమార్థంలేదు

అమెరికాలో సూచన

న్యూయార్కు, జూలై 13:—

"బిడ్డలు ముందు" అనే శీర్షికక్రింద న్యూయార్కు టైమ్సు పత్రికవ్రాయును "బ్రిటిషుబిడ్డలను, బ్రిటనునందుగల ఇతర శరణార్థుల బిడ్డలను సురక్షితముగ యుద్ధపెడుస్టేట్సునకు చేర్చుట కంటె అమెరికా నౌకలకు పరమార్థ మింకొకటి యుండజాలదు. అందు ముఖ్యముగ, ప్రమాదకరములగ ప్రాంతములందు గల పేదప్రజలబిడ్డలను ముఖ్యముగ గాపాడవలసియున్నది. జర్మనులకు పూర్తిగ పిచ్చిపట్టిపోయినదేపట్ల, ఈ బిడ్డల తెచ్చు నౌకలకు ఏవిధమగు ప్రమాదమును వంచింపజాలదు. మన తటస్థ విధానశాసనము-ఇట్టి జీవకారుణ్యప్రేరేపణము లగు కార్యముల నిరోధించుట కుద్దేశింపబడియుండలేదు. అవసరమగుచో నిందుకు శాసనమును సవరింపవలెను. ఈ కార్యమును పూనుకొనుటకు కాంగ్రెసువారు సంకోచించుదెవల, మనసానుభూతిప్రసంగముల నన్నిటిని కట్టిపెట్టి మానవుడగుచు యూరకొనుట మంచిది. అని న్యూయార్కు టైమ్సు వ్రాసెను.

అమెరికను నావికుల వాగ్దానము

న్యూయార్కు, జూలై 13:—

బ్రిటిషు దీవులనుండి బిడ్డలను సంయుక్త రాష్ట్రములకు దెచ్చుటకుగాను, "జీవరక్షనౌక"ను యెవరైన పంపునెడల, దాని నడపుటకు కావలసిన నావికులను- జీతము అక్కరలేకుండ ఉచితముగ సప్లయిచేయుటకు వాగ్దానముచేయుచు, అమెరికను నావికసంఘమువా రొకతీర్మానమును గావించిరి, సంయుక్తరాష్ట్రప్రభుత్వమునకు తెలియజేసిరి.

అయితే, పేదధనికవిచక్షణ లేకుండ అన్ని తరగతుల పిల్లలను ఎక్కించుకొని రావలెననియు ఆ పిల్లలకు అమెరికా స్టీంషిప్ కంపెనీ ఉచితముగ ప్రయాణపు టిక్కటుల నొసగవలెననియు, అపుడే తమతీర్మానమును సూచింపబడిన సహాయము వర్తించుననియు కార్మికసంఘము వారు తెలియజేశారు. (రూటరు)

ప్రేగు పురపాలక సంఘాధ్యక్షునిఅరెస్టు

లండను, జూలై 13:—

ప్రేగుపట్టణపు (జెకోస్లావేకియా) మేయరగు డాక్టరు క్లాప్కాగారు జర్మను ప్రభుత్వముపై విద్రోహాపరాధముల నొనర్చెనందుకుగాను-నాజీలచే అరెస్టు చేయబడెనని జర్మనురేడియో ప్రకటించుచున్నది. (రూటరు)

మలయాపత్రికల యుద్ధనిధి

లండను, జూలై 13 :—

మలయాయందలి వార్తాపత్రికలు ప్రారంభించిన యుద్ధనిధి 850 వేలు వసూలయ్యెను. ఈ మొత్తము బ్రిటిషు అధికారులకు అందజేయబడెను. యుద్ధవిమానముల కొనుట కిది వినియోగింపబడెను. (రూటరు)

అహింస ఆచరణీయము కాదు

మహాత్ముని సూచనను ఇంగ్లండు నిరాకరించుట

గాంధి లిన్‌లిత్గో లేఖలు

వార్ధాగంజి, జూలై 13:—

గాంధి మహాత్మునికిని రాజప్రతినిధియగు లిన్‌లిత్గో ప్రభువుకును జరిగిన ఈక్రింది ఉత్తర ప్రత్యుత్తరములు ప్రచురణార్థమై విడుదల చేయబడినవి:—లిన్‌లిత్గో ప్రభువుకు మహాత్ముడు జూలై 3 తారీఖున వ్రాసినలేఖ: "ప్రతి ఆంగ్లేయునికిని నేను గావించిన విజ్ఞాపనమును పత్రికలలో మీరు చూచియుందురు. ఐనను, మర్యాదకుగాను మీ కొకప్రతిని పంపుచున్నాను. నా విజ్ఞాపనమునందలి ఆఖరువాక్యమును మీరు గమనింపవలెదురు. దానియందలి విషయమును తగిన అధికారులకు మీరు దయతో పంపెదరా? నా విజ్ఞాపన, తుట్టకుదకు నేను గావించిన సూచన బ్రిటనుకు నేను చేయగల సేవను సూచించును. నేను చేయగలిగిన ప్రశస్తనే వయిదియే.

మహాత్మునికి లిన్‌లిత్గో ప్రభువులేఖ:

మహాత్మునికి ప్రత్యుత్తర మొసంగుచు జూలై 10 తారీఖున లిన్‌లిత్గో ప్రభువు యిట్లువ్రాసెను:

"జూలై 3 వ తారీఖున మీరువ్రాసిన ఉత్తరము, మీవిజ్ఞాపనము బ్రిటిషు ప్రభుత్వము వారికి పంపితిని ఇప్పుడు వారివద్దనుండి ప్రత్యుత్తరము వచ్చినది. మీఉద్దేశములను తాము అభినందించుచున్నను, సామ్రాజ్యమంతటితోను తాము జయముకంత లాపులక మనవరకు యుద్ధమును కొనసాగించు నుద్దేశ్యముకలవారనుట చేత మీరు సూచించిన కార్యపద్ధతులు తమకు విచారణీయములు కావని ఉత్తరములో వారు తెలిపిరి.

(అ. ప్రె.)

బెంగాలు సోషలిస్టుపార్టీ పునర్నిర్మాణము

యుసుఫ్ మెహరాలీగారి ప్రకటనము

కలకత్తా, జూలై 13:—

ఇతర పార్టీలకు జెందిన వారి నందరిని తొలగించి రాష్ట్రములో కాంగ్రెసు సోషలిస్టుపార్టీని పునర్నిర్మించెదరని అ. భా. కాం. సోషలిస్టు పార్టీ కార్యదర్శి ప్రకటించుచున్నాడు. ఈయన 5 రోజుల నుండియు నిచ్చటనుండి నేడు శాంతినికేతనము వెళ్లెను.

మెహరాలీగారి ప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు:—

ఇతర పార్టీలవారు వచ్చి పార్టీలో చేరుట అనేక యిబ్బందులకు కారణభూతమైనది. పీకిపార్టీలో లీగు చేసికొనుటకు ప్రయత్నములు జరిగెను. కాని, ఫలింపలేదు. ఈ కారణముచేత యితర పార్టీలవారిని పార్టీనుండి తొలగించుట తప్ప వేరు కర్తవ్యము లేదని తలంపబడెను. పార్టీ యిప్పుడు ఏకాశయము కలదైనది. అందరికిని ఏకమత్యము కలుగజేయు పార్టీ ఆశయము న కది విరుద్ధము గాదు. మొదటి నుండియు నందరికిని ఏకమత్యము కలిగించుట పార్టీ ఉద్దేశ్యమై యుండెను. సభ్యత్వపు పట్టిక పరిశీలింపబడి, యితర పార్టీలవారు తొలగింపబడిరి.

జూలై 24 వ తారీఖున పూనాలో జరుగు పార్టీ కార్యనిర్వాహకవర్గ సభలో నిటీవల కాంగ్రెసు వర్కింగు కమిటీవారు గావించియుండిన ప్రకటన చర్చింపబడును. (అ. ప్రె.)

రాబోవు అ. భా. కాం. కమిటీ సభ

మహారాష్ట్ర కాంగ్రెసుకమిటీవారి యేర్పాటులు

పూనా, జూలై 13:—

రాబోవు అ. భా. కాం. కమిటీయొక్క ప్రచురణశాఖాధికారి పత్రికలకు ఈ క్రింది ప్రకటనను గావించుచున్నాడు:—

అ. భా. కాం. కమిటీ సభ్యులకు ఉచితముగా భోజనము, బసయేర్పాటు చేయుటకు మహారాష్ట్ర కాంగ్రెసుకమిటీవారు పూనుకొనిరి. ఇందుకు సంబంధించిన యేర్పాటులన్నియు పూర్తియైనవి. బసలనుండి కాంగ్రెసుభవనమునకు సరసమైన వాహనములకు బంధ్లుకొనుకును. సభ్యులకు ప్రత్యేకముగా ఉత్తరములు వ్రాయబడుచున్నవి. ఆహ్వాన సంఘమువారి పనులు నుపుచేయుటకుగాను, ఆహ్వానముల నంగీకరించినవి లేనిది సభ్యులు జూలయి 31 తారీకులోగా తెలుపగోరుచున్నాము. (అ. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.